జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 79 మంగళవారం 12 ఆగస్టు - 2025 పేజీలు : 8 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

## రైతు బీమా కొత్త పాస్‌బుక్‌ల వెరిఫికేషన్ పూర్తి



ఆగస్ట్ 11(సందేశం టైమ్స్) :ప్రస్తుత 2025-26 సంవత్సరానికి సంబంధించిన రైతు బీమా ఈనెల 14 నుంచి అమలు కానుంది. దీనికి సంబంధించి వ్యవసాయశాఖ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ నిబంధనల మేరకు కొత్త రైతుల నమోదు, రెన్యూ వల్స్ చేపట్టాలని క్షేత్ర స్థాయి అధికారులకు వ్యవసాయశాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది జూన్ 5వ తేదీ వరకు కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చిన రైతుల్లో బీమాకు అర్హులైన వారిని వ్యవసాయశాఖ గుర్తించనుంది. భూ భారతిలో నమోదై, సీసీఎల్ ఎల్‌ఎలో నమోదైన భూములు కలిగిన రైతుల్లో 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న రైతులు బీమా పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు, ఆర్ ఎఫ్ ఆర్ పట్టాదారులకు సంబంధించి గిరిజన సంక్షేమ శాఖ అందించే డాటా ఆధారంగా రైతుబీమా కల్పించనున్నారు. ఈ మేరకు కొత్త వారందరూ ఈనెల 13లోగా క్షేత్ర స్థాయిలో ఏఈవోలు, ఏవోలతో వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. 2025-26 రైతు బీమా కోసం క్షేత్రస్థాయి అగ్రికల్చర్ అధికారులకు కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులను గుర్తించి రైతు బీమా పోర్టల్లో అధికారులు అప్లోడ్ చేయనున్నారు. రైతు బీమా పథకానికి అర్హులై ఉండి అప్లయ్ చేసుకోని వారికి సైతం తాజాగా దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. అయితే, ఐదెకరాలలోపు భూమి ఉండి కూడా గతంలో అప్లయ్ చేసుకోని రైతులకే ఈ దఫా అవకాశం కల్పిస్తున్నట్లు తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ సంవత్సరం కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు, గతంలో అర్హత ఉండి ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న వారందరూ కలిపి దాదాపు 2 లక్షల వరకు ఉండొచ్చని ప్రాథమిక అంచనా.

కొత్త బీమా సంవత్సరంలో ఇప్పటికే రైతు బీమా కలిగిన లబ్ధిదారులైన రైతుల రెన్యూవల్స్కు సంబంధించి డేటా పరిశీలన ఈనెల 12లోగా పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ క్షేత్ర స్థాయి అధికారులను ఉన్నతాధికారులు ఆదేశించారు. 60 సంవత్సరాలు నిండిన వారిని తొలగించి మిగిలిన అర్హులైన రైతులకు బీమాను రెన్యూవల్ చేయాలని సూచించారు. రైతు బీమా పోర్టల్లో రెన్యూవల్ అప్లోడ్ ప్రక్రియ పూర్తి అయిన వారికి ఈనెల 14వ తేదీ నుంచి కొత్త బీమా అమలు చేయనున్నారు. ఒకే రైతుకు రెండు అంతకంటే ఎక్కువ గ్రామాల్లో భూమి పట్టా పాస్బుక్ కలిగి ఉన్నప్పటికీ ఒకే పాలసీకి వర్తింపు ఉ ంటుందని తాజా మార్గదర్శకాల్లో అధికారులు పేర్కొన్నారు. అయితే, భూ భారతిలో జూన్ 5వ తేదీ వరకు ఫట్టా పాస్బుక్, సీసీఎల్ఎలో నమోదైన రైతులకు మాత్రమే రైతు బీమా వర్తింపు ఉంటుందని అధికారులు తెలిపారు. సీసీఎల్ఎలో లేని భములున్న రైతులకు బీమా వర్తింపు ఉండదని తాజా సర్క్యూలర్ లో స్పష్టం చేశారు. రైతు బీమా కలిగిన రైతులు సహజ మరణమైనా, ఏ విధంగా చనిపోయినా సదరు రైతు కుటుంబాలకు రూ. 5లక్షల చొప్పున పరిహారం అందుతుందని వ్యవసాయశాఖ పేర్కొంది.

## ఇందిరమ్మ ఇళ్ల తనిఖీ – సులభంగా నిర్మాణ పురోగతి తెలుసుకునే అవకాశం




హైదరాబాద్, ఆగస్ట్ 11(సందేశం టైమ్స్) :: ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులకు గుడ్ న్యూస్, ఇకపై ఇళ్ల నిర్మాణం ఏస్థాయిలో ఉంది, బిల్లుల చెల్లింపు తదితర వివరాలు ఈజీగా ట్రాక్ చేయవచ్చా. వివరాలు పూర్తిగా ఆన్లైన్లో అందు బాటులో ఉంటాయి. పారదర్శకతను పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్లు వెబ్ సైట్ లో అధికారులు మార్పులు చేశారు. లబ్దిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, తమ వివరాలను తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ, హిందీ భాషల్లో సులభంగా చూసుకోవచ్చు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులకు శుభవార్త, ఇకపై ఇంటి నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపు వంటి సమగ్ర వివరాలు ఆన్లైన్లో అందుబాటులో ఉండనున్నాయి. ప్రభుత్వం పారదర్శం తను పెంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్లు వెబ్సైట్లో మార్పులు చేసి, లబ్ధిదారుల సమాచారాన్ని నేరుగా చూసుకునే వీలు కల్పించినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. ఈ సౌకర్యం వల్ల లబ్దిదారులు ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు, కార్యాలయాల చుట్టూ తిరిగేందు సమయం, డబ్బులు వృథా అవుతుండగా.. సమస్యకు చెక్ పెట్టేందుకు వెబ్సైట్లో మార్పులు చేశారు. ప్రజల సౌకర్యార్థం ఈ వెబ్సైట్లో సమాచారం తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ, హిందీ భాషల్లో అందుబాటులో ఉంచారు. దీనివల్ల భాషాపరమైన సమస్యలు లేకుండా ప్రజలు సులభంగా తమ వివరాలను తెలుసుకోవచ్చు.

## హైకోర్టులో రేవంత్ రెడ్డికి భారీ ఊరట




ఆగస్ట్ 11(సందేశం టైమ్స్) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హైకోర్టు కీలకమైన ఊరటను కలిగించింది. 2019లో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసును హైకోర్టు కొట్టివేసింది. దీనితో ఆయనపై ఉన్న %ఏంటి ఈ కేసు నేపథ్యం?2019 అక్టోబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో, సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారనే ఆరోపణలపై పోలీసు అధికారులు రేవంత్ రెడ్డి పై ఒక క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఎన్నికల చట్టాలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపించారు.

## హైడ్రాకు మార్షల్స్ షాక్.. స్పందించిన రంగనాథ్





హైదరాబాద్:ఆగస్ట్ 11(సందేశం టైమ్స్) : రాష్ట్ర ప్రభుత్వం జీతాలు తగ్గించడంపై హైడ్రా మార్షల్స్ ఆందోళన చేపట్టారు. విధులను బహిష్కరించి తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. దీంతో హైడ్రా కంట్రోల్ రూమ్ సేవలతోపాటు ట్రైనింగ్, ప్రజావాణి సేవలు నిలిచిపోయాయి. ఈ విషయంపై తాజాగా.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైడ్రా మార్షల్స్ ఆందోళనపై ఆయన ఇవాళ(సోమవారం) మీడియాతో మాట్లాడారు.హైడ్రా మార్షల్స్ ఆందోళన టీ కప్పులో తుఫాను లాంటిదని కమిషనర్ రంగనాథ్ చెప్పుకొచ్చారు. జీవో ప్రకారం ఒక స్కేల్ జీతం విడుదల చేశారని తెలిపారు. హైడ్రాలో పనిచేస్తున్న వారి జీతాలు తగ్గే అవకాశం లేదని స్పష్టం చేశారు. చిన్న కన్ఫ్యూజన్‌తో మార్షల్స్ ఆందోళన చెందారని వివరించారు. అందరికి అర్థం అయ్యేలా వివరించామని పేర్కొన్నారు. వాళ్ళు కూడా సంతోష పడ్డారని చెప్పారు. హైడ్రాలో పని చేస్తున్న మార్షల్స్‌కి ఇంకా జీతం పెరుగుతుందని రంగనాథ్

## మంత్రి కొండా సురేఖ ఇంటి వద్ద ఉద్రిక్తత




హనుమకొండ,ఆగస్ట్ 11(సందేశం టైమ్స్) : హనుమకొండలోని రామ్‌నగర్‌లో మంత్రి కొండా సురేఖ ఇంటి వద్ద సోమవారం ఉదయం ఉద్రిక్తత నెలకొంది. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వొద్దంటూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు మంత్రి ఇంటిని ముట్టడించి ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే 8 నెలల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. మంత్రి ఇంట్లోకి చొరబడే ప్రయత్నం చేయగా సుబేదారి పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులకు జలకళ



హనుమకొండ,ఆగస్ట్ 11(సందేశం టైమ్స్) : : ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణా పరీవాహక ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు క్రమంగా వరద నీరు పెరుగుతోంది. శ్రీశైలం ఇన్‌ఫ్లో 1,99,714 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 1,00,800 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 35 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,485 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 881.20 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి నీటినిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు గానూ.. ప్రస్తుతం 194.30 టీఎంసీల నీరు ఉంది. సాగర్ 8 గేట్లు ఎత్తి నీటి విడుదల మరోవైపు నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. శ్రీశైలం నుంచి సాగర్‌కు వరద ప్రభావం పెరిగింది. దీంతో 8 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 64,465 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్‌కు 65,800 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా.. 1,10,483 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# బీసీలపై సవతి ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం – బీజేపి సీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్



సందేశం టైమ్స్ : సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సవతి తల్లి తన సవతి పిల్లలపైన సవతి ప్రేమా ఎలా చూపిస్తుందో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీసీల పైన సవతి ప్రేమ చూపిస్తుందని జ్యోతి పండాల్ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎలక్షన్స్ కంటే ముందు అడ్డగోలుగా, ఇష్టానుసారంగా తలా తోక లేని గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చారు, అలాగే కామారెడ్డిలో డిక్లేర్ చేసిన బీసీ రిజర్వేషన్ ఎంతవరకు సాధ్యమవుతుందని తెలుసుకోకుండా తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చి ఇప్పుడు బిజెపి పైన ఏడవడం ఎంతవరకు కరెక్ట్ అని జ్యోతి పండాల్ కాంగ్రెస్ లీడర్స్ నీ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసి డిక్లరేషన్ తెలిసి చేశారా తెలియక చేశారా అన్న అంశం కాంగ్రెస్ వాళ్ళకి తెలియాలి. జనవరి 1, 1979 నాడు అప్పటి సెంట్రల్ గవర్నమెంట్ ఒక కమిషన్ ని బీ.పీ మండల్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్టికల్ 340 ప్రకారం ఎవరైతే బీసీలు సామాజికంగా, ఆర్థికంగా మరియు విద్యాపరంగా వెనుకబడి ఉంటారో వాళ్ళందరినీ సర్వే చేసి రిపోర్ట్ సబ్మిట్ చేయాలని కమిషన్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కమిటీ వాళ్లు సర్వే చేసి డిసెంబర్ 31, 1984 సెంట్రల్ గవర్నమెంట్ కి రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగింది. ఆ రిపోర్ట్ ప్రకారము బీసీలకు 27% రిజర్వేషన్ ఇవ్వాలని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. 1979లో ఏదైతే గవర్నమెంట్ రూలింగ్ లో ఉండెనో ఆ పార్టీ ఓడిపోయిన తర్వాత 1980లో కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి రావడం జరిగింది, కాంగ్రెస్ గవర్నమెంట్ 1989 వరకు అధికారంలో ఉండడం జరిగింది కానీ ఈ పదేళ్ల కాలంలో రాజీవ్ గాంధీ గారు గాని సోనియా గాంధీ గారు గాని ఈ రిపోర్టు పైన ఎలాంటి స్పందన తెలియజేయలేదు. 1990లో మళ్ళీ కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారం కోల్పోయిన తర్వాత 1990లో అప్పటి ప్రధానమంత్రి అయిన వీ.పీ సింగ్ గారు ఈ మండల్ కమిటీ వారు ఏదైతే రిపోర్టు ఇవ్వడం జరిగిందో ఆ రిపోర్టు ప్రకారము 27% రిజర్వేషన్ ఇవ్వాలని వారు నిర్ణయించుకొని రిజర్వేషన్ అమల్లోకి తీసుకురావడం జరిగింది. అయితే ఈ రిజర్వేషన్స్ ని అమల్లోకి తీసుకురావడం వల్ల దేశంలో ఉన్న అప్పర్ క్యాస్ట్ వాళ్ళు నిరసనలు చేపట్టడం జరిగింది. అయితే ఇంద్రా సాహ్నే అనే పిటిషనర్ సుప్రీంకోర్టులో కేసు వేయడం వల్ల, సుప్రీంకోర్టు ఇంద్రా సాహ్నే %జం% యూనియన్ ఆఫ్ ఇండియా అనే కేసులో, 50% కంటే ఎక్కువ రిజర్వేషన్ ఇవ్వకూడదు అని సుప్రీంకోర్టు ఒక తీర్పును ఇవ్వడం జరిగింది. అలాగే మన భారత రాజ్యాంగంలో మూడు గవర్నమెంటల్ మిషనరీస్ ని అమలులోకి తీసుకురావడం జరిగింది (లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్ అండ్ జ్యుడిషియరీ). అయితే పార్లమెంట్లో ఏదైతే బిల్లు పాస్ చేయడం జరుగుతుందో ఆ బిల్లు భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుంది అన్నప్పుడు సుప్రీంకోర్టు దాన్ని పరిశీలించడం జరుగుతుంది. భారతదేశంలో నివసిస్తున్న ప్రజలందరికీ సమానత్వం ఉండాలనే ఉద్దేశంతో సుప్రీంకోర్టు 50% రిజర్వేషన్ లిమిట్ ని విధించడం జరిగింది. ఇప్పుడు బిజెపి గవర్నమెంట్ బిసి రిజర్వేషన్ ని ఆమోదించిన కూడా సుప్రీంకోర్టు దాన్ని తిరస్కరించడం జరుగుతుంది. ఒకవేళ 50% కంటే ఎక్కువ రిజర్వేషన్ ఇవ్వాలనుకున్నప్పుడు చాలా చాలా స్పష్టమైన మరియు న్యాయపరమైన అలాగే స్టాటిస్టికల్ డేటాని చూపిస్తూ మన రాష్ట్రంలో బీసీలు ఎలా అణిచివేయబడుతున్నారు, వాళ్ళకి ఎలా అన్యాయం జరుగుతున్నది అని ఇలాంటి అంశాలన్నీ కూడా న్యాయస్థానానికి ఇచ్చినప్పుడు మాత్రమే బిసి రిజర్వేషన్నీ ఆమోదించడం జరుగుతుంది. మీ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కాస్ట్ సర్వే చేశామని చెప్పడం జరుగుతుంది కానీ ఆ రిపోర్ట్ ని ఎందుకు బయట పెట్టడం లేదని జ్యోతి పండాల్ కాంగ్రెస్ లీడర్స్ ని ప్రశ్నించడం జరిగింది. ఆ రిపోర్టు బయట పెట్టినప్పుడు మాత్రమే మీరు ఎంత బాగా సర్వే చేశారని తెలుస్తుంది. తీన్మార్ మల్లన్న గారు కూడా బీసీ సర్వే కరెక్ట్ గా జరగలేదు బీసీల జనాభాని తక్కువ చేసి చూపించడం జరుగుతుంది అని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ వారు తీన్మార్ మల్లన్న నీ సస్పెండ్ చేయడం జరిగింది. అలాగే బీసీ సర్వే అవ్వకముందే బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి ఎలా ప్రవేశపెడతారు? ఈ అడ్డిమారి గుడ్డి బిసి సర్వే ని ఆధారం చేసుకొని బిజెపి ప్రభుత్వం గానీ సుప్రీంకోర్టు గాని ఎలా ఆమోదిస్తుంది అని జ్యోతి పండాల్ వ్యాఖ్యానించారు. బీసీలకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోతే లోకల్ బాడీ ఎలక్షన్స్ లో బీసీలు తగిన బుద్ధి చెబుతారనే భయంతో బీసీల పైన సవతి ప్రేమ చూపిస్తూ ఢిల్లీలో నిరసన తెలియజేయడం చూస్తుంటే, బట్ట కాల్చి బిజెపి పైన వేయాలన్న ఉద్దేశం చాలా చాలా స్పష్టంగా అర్థమవుతుందని జ్యోతి పండాల్ వ్యాఖ్యానించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం 50 సంవత్సరాల వరకు భారతదేశంలో రూలింగ్ లో ఉండే మరి అప్పుడు బీసీల పైన ఈ ప్రేమ ఎక్కడ పోయింది, కొత్తగా ఈ ప్రేమ ఇప్పుడు ఎప్పటినుంచి పుట్టుకొచ్చిందో తెలియజేయాలని జ్యోతి పండాల్ ప్రశ్నించడం జరిగింది. మీ సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఇది సుప్రీంకోర్టు ఆమోదించదు మరియు 9%ష్ట్ర% షెడ్యూల్లో కూడా చేర్చడం చాలా కష్టమైన విషయం అని తెలిసి కూడా బీసీల సింపతి కోసం మరియు బీసీల ఓట్ల కోసం ఈ సవతి ప్రేమ చూపించడం జరిగిందని చాలా చాలా స్పష్టంగా అర్థమవుతుంది. కాంగ్రెస్ లో ఉన్న బీసీలు మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇలాగే మద్దతు తెలిపితే మిమ్మల్ని ఇలానే మోసం చేస్తూ మీరు ఎక్కడ ఉన్నారో అక్కడే ఉండేలా చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. కావున కాంగ్రెస్ లో ఉన్న బీసీలు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేసే మోసాన్ని తెలుసుకోవాలని మరియు తెలుసుకుంటారని ఆశిస్తున్నానని జ్యోతి పండాల్ అన్నారు.

## ఘనంగా మార్కండేయ మహర్షి మహేశ్వర ఆలయం శంకుస్థాపన కార్యక్రమం

**హజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి**
**లమాజీ ఎంపీపీ పద్మ నరసింహారెడ్డి**
**మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి**



సందేశం టైమ్స్: సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి 11ఆగస్టు మండల కేంద్రమైన కౌడిపల్లి లో చేనేత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ మహర్షి మహేశ్వర ఆలయం శంకుస్థాపన కార్యక్రమం సోమవారం వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు ఉమాశంకర్ శర్మ పౌరోహిత్యంలో సాలె దుర్గమణి, శ్రీనివాస్ దంపతులు నవగ్రహ పూజ, వాస్తు పూజ శంకుస్థాపన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి, మాజీ ఎంపీపీ పద్మ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్లు వెంకటేశ్వర్ రెడ్డి, చిన్నం రెడ్డి, సొసైటీ డైరెక్టర్ చిన్న చిన్నం రెడ్డి, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మేకల జయరాం రాష్ట్ర కార్యదర్శి పద్మనాభం మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పి నర్సింలు, జిల్లా ఉపాధ్యక్షుడు శెట్టయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు తిరుమలేశ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాటూరి శాఖయ్య, గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్, జిల్లా అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, మట్ట నీరజా బుచ్చిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, పద్మశాలి సంఘం నాయకులు పద్మ దుర్గయ్య, పోల జనార్ధన్, నవీన్, మంత్రి కృష్ణ, ఆంజనేయులు, భీమేష్, శ్రీనివాస్, శ్యాం కుమార్, వెంకటేశం, శంకరయ్య, రమేష్, యాదగిరి, నరేందర్, వీరేశం, కుందరికం గౌడ్, సత్యనారాయణ గౌడ్, పురుషోత్తం, బి మల్లేశం, ఉడుత రాజు, జగన్, సందీప్, సంగమేశ్వర్, నర్సింలు, రమేష్ గౌడ్ రసూల్, పాషా, రఫిక్, పాండు, బాల్ లింగం తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మల్లేష్ ను పరామర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ హాసినిరెడ్డి



సందేశం టైమ్స్: సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి 11 ఆగస్టు మండల కేంద్రమైన కౌడిపల్లి కి చెందిన జర్నలిస్ట్ తోడేలు మల్లేష్ ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సోమవారం పరామర్శించారు. జర్నలిస్ట్ మల్లేష్ ఇటీవల బైకు కారు ఢీకొన్న ప్రమాదంలో కుడికాలు విరిగి గాయాలపాలయ్యాడు. విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి మల్లేష్ ని విమర్శించి ఎలాంటి ఇబ్బంది ఉన్న తను అండగా ఉండి సహాయపడతానని హామీ ఇచ్చారు. ఆమె వెంట జిల్లా గౌడ సంఘం నాయకుడు చంద్రం కృష్ణ గౌడ్, మహమ్మద్ నగర్ సొసైటీ వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి, దుర్గేష్, వెంకటేశ్వరరావు,శాఖయ్య, తిరుమలేష్, లక్ష్మణ్, ఉన్నారు.

## నేడు బీజేవైఎం ఆధ్వర్యంలో వట్టిపల్లి మండల కేంద్రంలోని పోతుల బోడ మడల్ స్కూల్ నీ సెల్ఫ్ సెంటర్ ఏర్పాటు చేయాలని



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 11ఆగస్టు సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ పోతుల బోడ మడల్ స్కూల్లో నీ సెల్ఫ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కీ వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బీజేవైఎం సంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ పట్లోళ్ల అరవింద్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఇంటర్ విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే చొరువ తీసుకొని వెంటనే సెల్ఫ్ సెంటర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షాన పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేవైఎం ఆందోల్ అసెంబ్లీ కో కన్వీనర్ అనిల్ కుమార్ , బీజేవైఎం మండల అధ్యక్షులు పాండు, బిజెపి సీనియర్ నాయకులు ప్రశాంత్ ,సంగమేష్ గౌడ్, కిషోర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు .

## నారాయణఖేడ్ ఆర్ టి సి డిపోని సందర్శించిన ప్రాంతీయ అధికారి







సందేశం టైమ్స్: సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 11 ఆగస్టుసంగారెడ్డి జిల్లా ఈరోజు నారాయణఖే డిపోకు ప్రాంతీయ అధికారి విజయభాస్కర్ ప్రయాణికుల రద్దీ గురించి ప్రతి స్టేజి చెక్ చేసుకుంటూ నారాయణఖేడ్ రావడం జరిగినది. ఎండి సజ్జనారు గారి ఆదేశానుసారం డ్రైవర్లకు కండక్టర్లకు. మూడు రోజుల నుండి డబుల్ డ్యూటీ చేస్తున్నందున అరటి పండ్లు ఫ్రూట్ జ్యూస్ ప్రాంతీయ అధికారి చేతుల మీదుగా అందజేయడం జరిగినది. రాఖీ పౌర్ణమి సందర్భంగా. ప్రయాణికుల రద్దీని పర్యవేక్షించడం జరిగినది ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగినన్ని బస్సులు అరేంజ్ చేయాలని డిపో మేనేజర్ మల్లేషయ్య గారిని ఆదేశించడం జరిగినది. మంగళ పేట్ బస్టాండ్ నారాయణఖేడ్ రాజు చౌక్. కంగిటి బస్టాండ్ సందర్శించడం జరిగింది వెంట డి ఎం మల్లేశం, అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు డిపో సూపర్వైజర్లు. అలాగే సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ. డిపో క్లర్క్ అబ్దుల్ పాషా. మార్కెటింగ్ సెల్ ఇన్చార్జి పాండు. శివ శంకర్ రాధాకృష్ణ ఆర్టీసీ ఉద్యోగులకు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షం..రాకపోకలకు అంతరాయం





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 11సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం పరిధిలో ని రాయికోడ్ మండలం నుండి యూసుఫ్ పూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. సాయంత్రం భారీ వర్షం పడడంతో వాగు వంతెన పైనుండి ఉపొంగి ప్రవహించడంతో రైతులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.వాగుపై శాశ్వత వంతెన నిర్మించాలని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సంపాదకీయం

## చరితార్థుడైన చరిత్రకారుడు

మహాత్మాగాంధీకి నలుగురు కుమారులు ఉన్నారు. ప్రథమ, ద్వితీయ పుత్రులు హరిలాల్, మణిలాల్‌ను ఆయన వేధించారు. మూడో తనయుడు రామ్‌దాస్ పట్ల ఆదరభావంతో ఉండేవారు. కనిష్ఠ కుమారుడు దేవదాస్ జన్మించేనాటికి బిడ్డల పట్ల మరింతగా ఆప్యాయతానురాగాలు చూపే తండ్రిగా పరిణతి పొందారు. చిన్నారి దేవో తల్లి కస్తూరిబాకు బాగా ప్రేమాస్పదుడైన బిడ్డ. మృదుస్వభావి అయిన దేవదాస్ ఆశ్రమ జీవితంలో బాగా ఒదిగిపోయారు. పెద్దవాడవుతున్న కొద్దీ తండ్రి చెప్పిన పనులన్నీ మారు మాట్లాడకుండా నిర్వర్తించేవారు. నూలు వడికేవారు, దక్షిణ భారతీయులకు హిందీ బోధించేవారు.ఒక సందర్భంలో మాత్రం తండ్రిని దేవదాస్ ధిక్కరించారు. గాంధీ సన్నిహిత సహచరుడు, రాజాజీగా సుప్రసిద్ధుడైన సి.రాజగోపాలాచారి కుమార్తె లక్ష్మితో దేవదాస్ ప్రేమలో పడ్డారు. వారి ప్రేమను గాంధీ, రాజాజీ ఇరువురూ వ్యతిరేకించారు. బిడ్డల ప్రేమను పరీక్షించేందుకు ఐదు సంవత్సరాల పాటు పరస్పరం మాట్లాడుకోకూడదని, ఉత్తరాలు సైతం రాసుకోకూడదని దేవదాస్, లక్ష్మిలను వారి తండ్రులు ఆదేశించారు. యువ ప్రేమికులు ఐదేళ్ల పాటు తమ తండ్రుల ఆదేశాన్ని ఓర్పుతో పాటించారు. నిషిద్ధకాలం పూర్తయిన తరువాత వివాహం చేసుకున్నారు. హిందుస్థాన్ టైమ్స్‌లో పాత్రికేయుడుగా దేవదాస్ చేరారు. ఢిల్లీలో దేవదాస్, లక్ష్మి కొత్త జీవితాన్ని ప్రారంభించారు. ఈ నగరంలోనే వారి నలుగురు బిడ్డలు జన్మించారు. 1934లో తార, 1935లో రాజ్‌మోహన్, 1937లో రామచంద్ర, 1945లో గోపాల్ కృష్ణ పుట్టారు. గాంధీ కుమారుడు రాజాజీ కుమార్తెను వివాహం చేసుకున్న వైనం నా మనసులో చిన్ననాటి నుంచీ నిలిచిపోయింది. దేవదాస్ లక్ష్మి ప్రేమ గాథ భారతదేశ మధ్యతరగతి ప్రజలలో విస్తృతంగా ప్రసిద్ధి పొందింది. వారి ప్రేమాయణం నా తల్లిదండ్రులకు కూడా స్ఫూర్తినిచ్చింది. నా తల్లిదండ్రులు సైతం తమ వివాహానికి ఇరువురి కుటుంబాల అనుమతికై ఐదేళ్లు వేచివున్నారు.దేవదాస్, లక్ష్మీ గాంధీల సంతానం నలుగురితోను పరిచయం కలగడం, స్నేహ బంధం ఏర్పడడం, నా మేధో వ్యాసంగాలను వారు ప్రభావితం చేయడం నా జీవిత మహద్భాగ్యంగా భావిస్తున్నాను. వీరిలో నాకు తొలుత పరిచయమయింది తాత్త్వికుడు రామచంద్ర గాంధీ. నా మేనమామలు చదివిన సెయింట్ స్టీఫెన్ కళాశాలలోనే ఆయన విద్యాభ్యాసం జరిగింది. అయితే నాకు బాగా పరిచితుడు, సన్నిహితుడు ఆ నలుగురిలో కడగొట్టు వాడయిన గోపాల్‌కృష్ణ. 1980ల్లో మేమిరువురమూ ఢిల్లీలో పనిచేస్తుండగా మా స్నేహం ప్రారంభమయింది. గోపాల్ గృహంలోనే ఆయన అక్క తారతో నేను మొదట సమావేశమయ్యాను. ఖాదీ వ్యవహారాలపై ఆమె సాధికారిక పరిశోధనలు నిర్వహించారు. తల్లిదండ్రుల మాతృభాషలతో పాటు హిందీ, బెంగాలీ, ఇటాలియన్, ఇంగ్లీష్ మొదలైన భాషలలో కూడా ఆమెకు అద్వితీయ పాండిత్యమున్నది. గోపాల్‌కృష్ణే తన పెద్ద సోదరుడు రాజ్‌మోహన్‌ను నాకు పరిచయం చేశారు. ఈ ఆగస్టు 7న రాజ్ 90వ వసంతంలోకి ప్రవేశించారు. ఈ ప్రశంసా వ్యాసానికి ఆయన పుట్టినరోజు ఒక సంతోషకరమైన సాకు. 1990లో నేను మొట్టమొదటసారి రాజ్‌మోహన్‌ను కలుసుకున్నప్పుడు ఆయన ఒక పార్లమెంటరీ ఎన్నికలో పోటీ చేసి ఓడిపోయారు. 1989లో అమేథీ లోక్‌సభా నియోజకవర్గంలో ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీపై ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా రాజ్‌మోహన్ పోటీ చేశారు. ఆ ఎన్నిక అస్లీ గాంధీ, నక్లీ గాంధీ మధ్య పోటీగా దేశవ్యాప్తంగా సుప్రసిద్ధమయింది. రాజ్‌మోహన్ మహాత్ముడికి స్వయాన మనవడు. రాజీవ్‌కు గాంధీ పేరు యాదృచ్ఛికంగా వచ్చింది (పార్సీ మతస్తుడు అయిన రాజీవ్ తండ్రి ఫిరోజ్‌గాంధీ పేరును వాస్తవంగా 'ఘాండీ' అని ఉచ్చరిస్తారు). సమున్నత నైతిక, మేధో వ్యక్తి వ్యక్తిత్వమున్న రాజ్‌మోహన్‌కు సిరిసంపదలు లేవు. సహజంగానే నెహ్రూ కుటుంబానికి కంచుకోట అయిన అమేథీలో ఆయన పరాజయం పాలయ్యారు. అయితే ఆ సార్వత్రిక ఎన్నికల్లో రాజీవ్ పార్టీ ఓడిపోయింది. విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ ప్రధానమంత్రి అయ్యారు. రాజీవ్‌కు గట్టి పోటీనిచ్చినందుకుగాను రాజ్‌మోహన్‌కు రాజ్యసభ సభ్యత్వం లభించింది.చూపరులను ఇట్టే ఆకట్టుకునే వ్యక్తి రాజ్‌మోహన్. చాలా నెమ్మదిగా, మృదువుగా జాగ్రత్తగా మాట్లాడతారు. అయితే సోదరుడు రామచంద్రకు ఉన్న వాగ్ధాటి ఆయనకు లేదు. తమ్ముడిలోని కొంటె హాస్యమూ అన్నలో తక్కువే. రాజ్‌మోహన్‌తో పరిచయమైన వెంటనే ఆయనలో అపారమైన ప్రభావశీలత ఉన్నదని నాకు అర్థమయింది. అప్పటికే నేను ఆయన రాసిన రాజాజీ, పటేల్‌ల జీవితచరిత్రలు చదివాను. వాటి మేధో నైశిత్యం, నిష్పాక్షికత నన్ను ప్రగాఢంగా ప్రభావితం చేశాయి. రాజ్‌మోహన్ తొలుత 'హిమ్మత్' అనే మ్యాగజైన్‌కు ఎడిటర్‌గా ఉండేవారు. ఉదారవాద విలువలను నిర్భయంగా సమర్థించేవారు. ఎమర్జెన్సీలో అనేక ఒత్తిళ్లకు తట్టుకుని నిలబడిన ఆ పత్రిక ఆ తరవాత ఆర్థికవనరుల కొరతతో మూతపడింది. తదనంతర కాలంలో ప్రధానస్రవంతి మీడియాలో సుప్రసిద్ధులు అయిన పాత్రికేయులు, రచయితలు తొలుత రాజ్‌మోహన్ మార్గదర్శకత్వంలోనే శిక్షణ పొందారు.రాజ్‌మోహన్‌కు నన్ను గోపాల్ పరిచయం చేసిన తరువాత నేను నేరుగా ఆయనను కలిసి మాటా మంతీ జరపడం ప్రారంభించాను. రాజ్‌తో ప్రతి సమావేశమూ మన దేశ చరిత్రపై నాకు కొత్త అంతర్ దృష్టులను సమకూర్చింది. ముఖ్యంగా స్వాతంత్ర్యోద్యమంపై నా పరిజ్ఞానాన్ని ప్రగాఢమూ విస్తృతమూ చేసింది. భారత్ ప్రజాస్వామ్య, బహుళత్వ భవిష్యత్తు గురించి మేము కలతచెందేవాళ్లం. అనేక సంవత్సరాలుగా నేను ఆయనతో ఢిల్లీ, బెంగళూరు, పంచగని, ఈస్ట్ లాన్సింగ్ (మిషిగాన్)లో వివిధ విషయాలపై విస్తృతంగా సంభాషణలు జరుపుతున్నాను. రాజ్ పుస్తకాలు, వ్యాసాలు శ్రద్ధగా చదువుతున్నాను. అవి నాలో కొత్త ఆలోచనలను పురిగొల్పాయి..

# 175 ట్రాక్టర్లతో అన్నదాత విజయోత్సవ ర్యాలీ

**ప్రత్తిపాడులో ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో నిర్వహణ**

**పాలకొండలో 100 ట్రాక్టర్లతో ఎమ్మెల్యే నిమ్మక ర్యాలీ**



ప్రత్తిపాడు, పాలకొండ, ఆగస్టు 11(సందేశం టైమ్స్): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రత్తిపాడు టీడీపీ కార్యాలయం వద్ద వరుపుల రాజా విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే ర్యాలీ ప్రారంభించారు. తొలుత ఎడ్ల బండిపై, ఆ తరువాత ట్రాక్టర్‌పై రైతు వేషధారణలో ఆమె యాత్రలో పాల్గొన్నారు. యాత్రలో 175 ట్రాక్టర్లు పాల్గొన్నాయి. ఒమ్మంగి, చినశంకర్లపూడి గ్రామాల్లో వరినాట్లు వేసిన ఎమ్మెల్యే... రాచపల్లి, ఉత్తరకంచి, లంపకలోవలలో రైతు కూలీలను పలకరించారు. కాగా, పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ జరిగింది. 100 ట్రాక్టర్లతో రైతులు భారీగా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విత్తనాల పంపిణీ నుంచి ఎరువులు, సాగునీరు తదితర విషయాల్లో రైతులకు మేలు చేసే విధంగా చర్యలు చేపడుతోందని తెలిపారు.

# అనంతలో రేషన్ బియ్యం దందా



యాడికి,ఆగస్టు 11(సందేశం టైమ్స్):అనంతపురం జిల్లా యాడికి మండల కేంద్రంలో రేషన్ బియ్యం దందా వెలుగు చూసింది. ఓ రైస్‌మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన 200 టన్నులకుపైగా రేషన్ బియ్యాన్ని పోలీసులు, పౌరసరఫరాల అధికారులు గుర్తించారు. తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్‌చౌదరి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం రాత్రి రెండు వాహనాల్లో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. వీటిని యాడికి పోలీసు స్టేషన్‌కు తరలించారు. రైస్‌మిల్లులో రేషన్ బియ్యం నిల్వలు ఉన్నాయనే అనుమానంతో ఉదయం నుంచి బందోబస్తు ఏర్పాటుచేశారు. టీడీపీ నాయకులు అక్కడికి చేరుకుని, రైస్‌మిల్లును సీజ్ చేయాలని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. రైస్‌మిల్లు యజమాని అందుబాటులో లేకపోవడంతో అధికారులు అతని ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులకు నోటీసులు అందజేశారు. రైస్‌మిల్లు తాళాలు తెరిచి, సోదాలు నిర్వహించారు. లోపల గుట్టలు, గుట్టలుగా ఉన్న రేషన్ బియ్యాన్ని చూసి అధికారులు ఆశ్చర్యపోయారు. 200 టన్నులకు పైగా రేషన్ బియ్యం నిల్వలు ఉంటాయని అంచనా వేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే పోర్టిఫైడ్ బియ్యం ప్యాకెట్లు కూడా మిల్లులో పెద్ద మొత్తంలో ఉండడం గమనార్హం. వాటిని సీజ్‌చేసి పౌరసరఫరాల అధికారులకు అప్పగించనున్నట్టు పోలీసులు తెలిపారు.

## గిరిజనులకు తప్పని డోలీ మోత



ఆగస్టు 11(సందేశం టైమ్స్):పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం చీడిమానుగూడ గిరిశిఖర గ్రామానికి రహదారి సౌకర్యం లేదు. రాళ్లు తేలిన ఆ మార్గంలో వాహనాలు వెళ్లే పరిస్థితి లేదు. దీంతో ఆ ప్రాంతవాసులకు డోలీ మోతలు తప్పడం లేదు. చీడిమానుగూడకు చెందిన సవర ఒబిగోల్ అనే బాలిక రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. దీంతో ఆ బాలికను కుటుంబ సభ్యులు, గ్రామస్థులు డోలీ కట్టి.. మూడు కిలోమీటర్లు నడిచి కొండాడ గ్రామానికి చేర్చారు. అక్కడి నుంచి ఆటోలో పాలకొండ చేరుకుని బాలికను ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. బాలిక ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరారు.

## 847 సంఘాలకు త్రిసభ్య కమిటీలు

అమరావతి, ఆగస్టు 11(సందేశం టైమ్స్):రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల భర్తీలో భాగంగా మరికొన్ని వ్యవసాయ సహకార సంఘాలకు ప్రభుత్వం అధికారేతర పర్సన్ ఇన్‌చార్జి(త్రిసభ్య) కమిటీలను నియమించింది. ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో 819 సహకార సంఘాలకు నియమించిన అధికారేతర పర్సన్ ఇన్‌చార్జి కమిటీలు వచ్చే జనవరి 30 వరకు కొనసాగనుండగా, తాజాగా 821 సంఘాలకు నియమించిన కమిటీలు జనవరి 30 వరకు ఉంటాయని పేర్కొంది. కాగా మరో 26 సంఘాలకు అక్టోబరు 30 వరకు అధికారేతర పర్సన్ ఇన్‌చార్జి కమిటీలను నియమించింది.

# ఆర్టీసీ బస్సునే ఎత్తుకెళ్లాడు

**తాళం బస్సుకే ఉంచి విశ్రాంతి గదికి వెళ్లిన డ్రైవర్**

**ఇదే అదనుగా బస్సుతో ఉడాయించిన వ్యక్తి**

**నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**మతిస్థిమితం లేని వ్యక్తిగా గుర్తింపు**



ఒంగోలు క్రైం, ఆగస్టు 11(సందేశం టైమ్స్)::మతిస్థిమితం లేని వ్యక్తి పూటుగా మద్యం సేవించి బస్టాండ్‌లో ఖాళీ ఉన్న ఆర్టీసీ బస్సును అపహరించి తీసుకెళ్లాడు. ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగిందీ ఘటన. సమాచారం అందుకున్న పోలీసులు కొద్ది దూరంలోనే బస్సును అడ్డుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి ప్రమాదమూ జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఘటనలో బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. కర్నూల్-1 డిపోకు చెందిన బస్సును ఒంగోలు బస్టాండ్‌లో పార్కు చేసిన డ్రైవర్ తాళాలను బస్సుకే ఉంచి విశ్రాంతి తీసుకునేందుకు విశ్రాంతి గదికి వెళ్లాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన మతిస్థిమితం లేని వ్యక్తి ఆ బస్సు ఎక్కి డ్రైవింగ్ చేసుకుంటూ తీసుకెళ్లాడు. బస్టాండ్‌లో ఉన్న కొందరు ప్రయాణికులు వెంటనే ఈ విషయాన్ని డిపోలోని ఔట్‌పోస్టు పోలీసులకు తెలిపారు. దీంతో పోలీసులు ఒంగోలులోని కర్నూల్‌రోడ్డు ఫ్లైవోవర్ వద్ద బస్సును అడ్డుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బస్సును ఆర్టీసీ బస్టాండ్‌కు, నిందితుడిని ఒంగోలు వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు తరలించారు.

# తిరుమలలో మద్యం బాటిల్‌తో వైసీపీ నేత



తిరుమల, ఆగస్టు 11(సందేశం టైమ్స్): తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా ఓ వైసీపీ నేత మద్యం బాటిల్‌తో హల్‌చల్ చేసిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సాధారణంగా తిరుమలకు మద్యం తాగి రావడం, మద్యం తీసుకురావడం నిషేధం. అయితే తిరుమలకు చెందిన భీమవరపు నాగరాజురెడ్డి అనే వైసీపీ నేత బాలాజీనగర్ సమీపంలోని రింగురోడ్డులో మద్యం బాటిల్ చేతపట్టుకుని ముద్దాడుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. నాగరాజురెడ్డి గత ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్‌ల వద్ద నిబంధనలకు వ్యతిరేకంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ్‌రెడ్డికి ఓట్లు వేయాలని ప్రచారం చేయడం విమర్శలకు దారితీసింది. తిరుమలలో తట్టల దందా చేశాడనే ఆరోపణలు కూడా ఆయన ఉన్నాయి. అలాగే చిట్టీ, వడ్డీ వ్యాపారంతో స్థానిక వ్యాపారులను దోచుకున్నాడనే ఫిర్యాదులు కూడా అధికంగా ఉన్నాయి. ఇటీవల నాగరాజు వేధించాడంటూ హరీషరెడ్డి అనే వ్యక్తి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తాజాగా మద్యం బాటిల్‌తో ఉన్న ఫొటోలు వెలుగులోకి రావడంతో నాగరాజు మరోసారి వార్తల్లో నిలిచాడు. అయితే ఈ ఫొటోలు ఎప్పటివి అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఫొటోలు ఎప్పటివైనా తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా రోడ్డుపైనే మద్యం బాటిల్ పట్టుకుని ఉండటంపై టీటీడీ ఎలా స్పందిస్తుందో చూడాలి.

# ప్లాస్టిక్‌పై పోరు

**ఆలయాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధిస్తూ దేవదాయ శాఖ ఉత్తర్వులు %స్వచ్ఛాంధ్రలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం నిర్ణయం**



ద్వారకాతిరుమల, ఆగస్టు 11(సందేశం టైమ్స్):స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్రలో భాగంగా ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేసేందుకు రాష్ట్ర ప్రభు త్వం కృత నిశ్చయంతో వుంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని అన్ని ప్రధా న ఆలయాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడ కంపై నిషేధం విధిం చింది. ఈ మేరకు దేవ దాయ శాఖ కమిషర్ కె.రామ చంద్రమోహన్ ఉత్తర్వులు జారీచేశారు. ఆలయాల్లో పనిచేసే జాయింట్, డిప్యూటీ, సహాయ కమిషనర్లు ఈ ఆదేశాలను తప్పని సరిగా అమలు చేయాలి. సాధారణంగా ఆలయాల్లో పూజా సామగ్రి దుకాణాలు, ప్రసాదాల కౌంటర్ల వద్ద సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ కవర్లు అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతుంటాయి. ఇలాంటి వాటికి చెక్ చెప్పాలని నిర్ణయించింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ప్రముఖ ఆలయా లైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి, భీమవరం మావుళ్లమ్మ, జంగారెడ్డిగూడెం మద్ది ఆంజనేయస్వామి, నిడదవోలు కోట సత్తెమ్మ, పంచారామ క్షేత్రాలైన పాలకొల్లు క్షీరా రామలింగేశ్వరస్వామి, భీమవరం సోమేశ్వర స్వామి ఆలయాల ప్రాంగణాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను, ఏ ఆకారంలో ఉన్న నాన్ ఓవెన్ బ్యాగ్‌లైనా వినియోగాన్ని పూర్తి స్థాయి లో నిలుపుదల చేయాలి. దేవస్థానం పాట దుకాణాల్లో సైతం వీటి వినియోగాన్ని నిషేధిం చాలి. ఆలయాలను ప్లాస్టిక్ రహిత ప్రదే శాలుగా తీర్చిదిద్దేందుకు, ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతీ ఆలయంలోని సిబ్బందిలో సీనియర్‌ను నోడల్ అధికారిగా నియమిస్తారు. ఆ అధికారి ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాలను పరిశీలిస్తూ ప్లాస్టిక్ వినియోగం లేకుండా చూస్తారు. ఈవోలు తరచూ తనిఖీలు చేస్తారు.. ఇటీవల స్వచ్ఛాం ధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆలయా ల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ కోరిక మేరకు ఈ విధంగా నిర్ణయిస్తూ ఆదేశాలిచ్చారు.

# విద్యుదాఘాతంతో యువకుడి మృతి

గరివిడి, ఆగస్టు 11(సందేశం టైమ్స్): మండలంలోని కోడూరు పంచాయతీ పరిధిలో గల వైఎస్ఆర్ కాలనీ అనే మధుర గ్రామానికి చెందిన కర్లి జగదీష్(25) అనే యువకుడు విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి. జగదీష్.. గరివిడి, చీపురుపల్లి పట్టణాల మధ్యన పోలీసుస్టేషన్ సమీపం లో ప్రధాన రహదారిని ఆనుకుని బైకు వాటర్ సర్వీసింగ్ సెంట ర్ నడుపుతున్నాడు. సాయంత్రం 5 గంటల సమ యంలో ఒక బైకు వాటరింగ్ చేయడానికి మోటార్ స్విచ్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య భారతితోపాటు 2 సంవత్సరాల వయస్సుగల ఒక చిన్న పాప ఉంది.

# గంజాయి పట్టివేత



పలాస/ పాతపట్నంఆగస్టు 11(సందేశం టైమ్స్): పలాస, పాతపట్నం మండలాల్లో పోలీసులు చేపట్టిన తనిఖీల్లో 7.2 కిలోల గంజాయి పట్టుబడింది. గంజాయి రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. మ రొకరు పరారయ్యారు.పలాస రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం-2లో అనుమానాస్పదంగా తిరుగుతు న్న ఒడిశా రాష్ట్రం అంబుగాన్ గ్రామానికి చెందిన రాహుల్‌బ్యూరో అనే వ్యక్తిని రైల్వే హెచ్‌సీ సోమేశ్వరరావు, పోలీసులు తనిఖీ చేశారు. ఆయన బ్యాగును చేయగా నాలుగు కిలోల గంజాయి బయటపడింది. తన సోదరుడు పిపిన్‌తో కలిసి రైలులో హైదరాబాద్ వెళ్లేందుకు పలాస రైల్వే స్టేషన్‌కు చేరుకున్న రాహుల్ బ్యూరో పోలీసు లకు పట్టుబడ్డాడు. పోలీసులను చూసి పిపిన్ పరారీ అయ్యాడు. ఆయన కోసం గాలిస్తున్నట్లు రైల్వే ఎస్ఐ ఎ.కోటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నట్లు చెప్పారు.ఒడిశాలోని జాజూల్‌పూర్ నుంచి పాత పట్నం మండలం కాగువాడ గ్రా మానికి గంజాయిని తీసుకువచ్చిన రవీంద్ర ప్రధాన్ అనే వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ వివరాలను పాతపట్నం పోలీస్ స్టేషన్‌లో సీఐ వి.రామారావు విలేకరులకు వెల్లడించారు. రవీంద్ర ప్రధాన్.. కాగువాడ గ్రామానికి చెందిన నవీన్ బరోడా, లావాటి నీలకంఠంకు విక్రయించేందుకు మూడు ప్యాకెట్లలో 3.2 కిలోల గంజాయి తెచ్చాడు. ముందస్తు సమాచారం మేరకు ఎస్ఐ బి.లావణ్య తన సిబ్బందితో మాటువేసి స్థానిక నీలమణిదుర్గ ఆలయ సమీపంలోని తోటలో ఉన్న రవీంద్ర, నవీన్, నీలకంఠంను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఉద్దానంలో ఎలుగుబంట్లు హల్‌చల్




హరిపురం, ఆగస్టు 11(సందేశం టైమ్స్):మందస మండలం లోహరిబంద పంచాయతీ చిన్నలోహరిబంద, కొత్తపేట, దుమ్మూలూరు తదితర గ్రామాల పరిధిలో ఎలుగుబంట్లు సంచరిస్తుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. సాయంత్రం రెండు ఎలుగుబంట్లు చిన్నలోహరిబంద గ్రామంలోనే మకాం వేసి వీరంగం సృష్టించాయి. గతేడాది ఎర్రముక్కాం, దున్నూరు గ్రామాల్లో ఎలుగు సృష్టించిన బీభత్సాన్ని మరవకముందే ప్రస్తుతం రాత్రి, పగలు తేడాలేకుండా గ్రామాల్లోకి వస్తుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రాత్రి ఆరుదాటితే చాలు ఇంటినుంచి బయటకు రాలేని పరిస్థితి. ఇతర పనులమీద పక్క గ్రామాలకు వెళ్లేవారు ఈ రోడ్లు వెంబడి రావాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. వర్షాకాలం కావడంతో జీడి తోటలు శుభ్రం చేసే పనులకు వెళ్లలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఎలుగుల నుంచి రక్షణ కల్పించాలని గ్రామానికి చెందిన వెంకటరావు, వైకంఠరావు, శ్రీనివాస్ తదితరులు కోరుతున్నారు.

# నిమ్మ రైతు..కంటి చెమ్మ!



గోపాలపురం,ఆగస్టు 11(సందేశం టైమ్స్):గిట్టుబాటు ధరలేక నిమ్మరైతుల కళ్లు చెమ్మ గిల్లుతున్నాయి. పెట్టుబడితో పాటు శ్రమకు తగిన ఫలితం లేకపోవడంతో నిమ్మకాయలు చెట్ల నుంచి కోయడానికి కూడా రైతు అడుగు ముందుకు వెయలేకపోతున్నాడు. ఆశించిన ధర దక్కకపోవడానికి ధరలు తగ్గుదలే ప్రధా న కారణమని నిమ్మరైతులు చెబుతున్నారు. ఏళ్ల కొద్దీ తోటలు పెంచి పూతసమయంలో వర్షాలు కురవడం, పూత రాలిపోవడం వంటి పరిణామాలు నిమ్మ రైతులపై ప్రభావం చూపుతున్నాయి. వేసవిలో ధరలు గరిష్టంగా పెరగడంతో దిగుబడి లేక రైతులు ఆశించిన స్థాయిలో నిమ్మకాయలు ఉత్పత్తి చేయలేక పోయారు. ప్రస్తుతం దిగుబడి అధికంగా ఉన్న ప్పటికి ధరలు పడిపోవడంతో నిమ్మరైతుకు అనాసక్తి కలుగుతుంది. ఈ ఏడాది వేసవిలో కిలో నిమ్మ ధర గరిష్టంగా రూ.70 - రూ.80ల వరకు పెరిగింది. రైతుకు ఆశించిన స్థాయిలో ధర ఉన్నప్పటికి ఉత్పత్తి, దిగుబడి లేకపోవ డంతో డీలా పడ్డారు. ప్రస్తుతం దిగుబడి ఉన్నా ధరలు పతనం కావడంతో కిలో నిమ్మ ధర రూ.25 -20 పలుకుతోంది. కిలోకు చిన్న సైజు అయితే 25 కాయలు వస్తాయి.. పెద్ద సైజు అయితే 18 కాయలు వరకూ వస్తాయి. దీంతో దిగుబడి ఉన్న ఫలితం దక్కడం లేదం టూ నిమ్మరైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏజెన్సీ, మెట్ట ప్రాంతంలో పొగాకు, నిమ్మ సాగుపై ప్రభావం చూపుతుంది. దీంతో ఆశిం చిన స్థాయిలో పెట్టుబడికి దగ్గ ఫలితం లేక పోవడంతో నిమ్మ రైతులు పొగాకు సాగుపై మక్కువ చూపుతున్నారు. గత మూడేళ్లగా పొగాకు ధరలు గరిష్టంగా పెరగడంతో నిమ్మ ను తొలగించి పొగాకు సాగుపై నిమ్మరైతులు సాగుకు మక్కువ చూపుతున్నారు. కాస్తో కూ స్తో మిగిలిన నిమ్మ రైతులకు కనీస ధరలు దక్కకపోవడంతో నిరాశచెందుతున్నారు. నిమ్మ ధరలు ఇలాగే ఉంటే రానున్న రోజుల్లో నిమ్మ సాగు కనుమరుగయ్యే పరిస్థితి ఉంటుంది.

# నీటమునిగి పలువురు మృతి..



నెల్లూరు:ఆగస్టు 11(సందేశం టైమ్స్): ఏపీలోని పలు ప్రాంతాల్లో నీటమునిగి పలువురు వ్యక్తులు మృతిచెందారు. కావలి మండలం తుమ్మలపెంట బీచ్‌లో ఐలా శివకృష్ణ (21), వెయ్యాల విష్ణు(19) అనే మత్స్యకార యువకులు స్నేహితులందరితో కలిసి బోటులో షికారుకు వెళ్లారు. బోటులో షికారు చేస్తున్న సమయంలో పెద్ద అల రావడంతో బోటు బోల్తా పడింది. దీంతో బోటులో ఉన్న శివకృష్ణ, విష్ణు నీటమునిగి మృతిచెందగా.. మిగిలిన యువకులు పాణాలతో బయటపడ్డారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.మరో ఘటన భీమిలి పట్టణంలో చోటుచేసుకుంది. సరగడ అప్పలరెడ్డి (42) అనే వ్యక్తి బీచ్‌లో స్నానం చేస్తుండగా.. ప్రమాదవశాత్తు నీటమునిగారు. వెంటనే స్పందించిన గజ ఈతగాళ్లు.. ఆయనను పట్టుకుని ఒడ్డుకు చేర్చి.. ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. ఆ వ్యక్తి చికిత్స పొందుతూ.. ఆసుపత్రిలో మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడిని గొల్లలపాలెం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించిన పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్ అరెస్ట్..

కడప:ఆగస్టు 11(సందేశం టైమ్స్): గత కొంతకాలంగా జిల్లా పోలీసులుకు నిద్రలేకుండా చేసిన మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్ నాగ దస్తగిరి రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. నాగ దస్తగిరితో పాటు మరో ఐదుగురు స్మగ్లర్లను మైదుకూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అరెస్ట్ వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు.మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలో ఆరు మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ అశోక్ కుమార్ వివరించారు. వారి నుంచి ఒక టన్ను ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు, ఒక బైక్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ అరెస్టులో.. మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్ ఇరగంరెడ్డి నాగదస్తగిరి రెడ్డి పట్టుబడినట్లు తెలిపారు. నాగదస్తగిరిపై ఇప్పటికే 86 ఎర్రచందనం కేసులు, 34 చోరీ కేసులు, 3 పీడీ యాక్టు కేసులు ఉన్నాయని తెలిపారు. అతని భార్య లాలుబీని కూడా వారం క్రితం పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్పీ అశోక్ వెల్లడించారు. నాగదస్తగిరిని అరెస్ట్ చేసిన మైదుకూరు పోలీసులను ఎస్పీ అభినందించారు.

# డిజిటల్ లక్ష్మి వస్తోంది

## మహిళలకు పౌర సేవల బాధ్యత %పట్టణాల్లో సీఎస్‌సీల ఏర్పాటు జిల్లాలో 242 మంది గుర్తింపు




భీమవరం టౌన్, ఆగస్టు 11(సందేశం టైమ్స్): మెప్మా సంస్థ ఆధ్వర్యంలో పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగా పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాలలో చదువుకున్న మహిళలను ఎంపికచేసి డిజిటల్ లక్ష్మి కామన్ సర్వీసు సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 547 మందిని ఎంపిక చెయ్యాలని నిర్ణయించగా ఇప్పటి వరకు 468 మందిని గుర్తించారు. పశ్చిమలో 304మందిని ఎంపిక లక్ష్యం కాగా ఇప్పటి వరకు 242 మందిని ఎంపిక చేశారు. నూరుశాతం పూర్తి చేయడానికి మెప్మా అధికారులు కసరత్తు చేస్తున్నారు. త్వరలో డిజిటల్ లక్ష్మిలు సేవలందించనున్నారు.స్వయం సహాయక సంఘంలో కనీసం మూడేళ్ల క్రితం చేరి ఉండాలి. 21నుంచి 40 ఏళ్లలోపు వయసు, డిగ్రీ చదివి, స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండాలి. ఆధార్ స్థానిక అడ్రస్సుతో కలిగి ఉండాలి. దరఖాస్తులు పూర్తిస్థాయి పరిశీలన అనం తరం అర్హులను ఎంపిక చేస్తారు. ఈ సెం టర్ల ద్వారా దాదాపు 250 రకాల సేవలు అందించనున్నారు..

ఉమ్మడి జిల్లాలో 549 మంది ఎంపిక లక్ష్యం

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 549 మంది డిజిటల్ లక్ష్మిలను ఎంపిక చేయాల్సి ఉండగా 468 మందిని ఎంపిక చేశారు. ఇంకా 81 మందిని ఎంపిక చేయాల్సి ఉంది. ఎంపిక బాధ్యత మెప్మా అధికారులకు అప్పగించారు.

రూ. 2.5 లక్షల రుణం

ఎంపికైన డిజిటల్ లక్ష్మికి మెప్మా సంస్థ రూ. 2.5 లక్షలు రుణం మంజూరు చేయిస్తారు. ఇందులో ల్యాప్‌టాప్, కియోస్క్, డివైజ్, ప్రింటర్, వంటివి అందజేస్తారు. ఈవీటి ద్వారా కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా అందించే అన్ని సేవలను అందించే అవకాశం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని పథకాలకు దరఖాస్తులను ఆన్‌లైన్ చేసుకునే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

ఈనెలలోనే ప్రారంభం?

డిజిటల్ లక్ష్మి కేంద్రాలు (సీఎస్‌సీ) ఈనెలలోనే ప్రారంభించే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సాధికారిత దిశగా సాగేందుకు డిజిటల్ లక్ష్మి కేంద్రాలను ముఖ్యమంత్రి ప్రారంభించే విధంగా అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# కిడ్నాప్ కేసులో ఐదుగురి అరెస్ట్



రంపచోడవరం/దేవీపట్నంఆగస్టు 11(సందేశం టైమ్స్):అల్లూరి జిల్లా దేవీపట్నం మండలం శరభవరం సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సోయం శ్రీ సౌమ్యను ఈ నెల 7న ఉదయం 10, 11 గంటల మధ్యలో ఏడుగురు వ్యక్తులు ఇన్నోవా వాహనంలో వచ్చి కిడ్నాప్ చేసిన ఘటనలో ప్రధాన నిందితుడితో పాటు మరో నలుగురిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ జి.సాయి ప్రశాంత్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో ప్రత్యేక పోలీసు బృందం గుర్రేడు వద్ద ఏ1 నిందితుడైన కశింకోట అనిల్‌కుమార్, ఏ2 కళ్యాణం ఉమా మహేష్, ఏ3 రాగోలు దుర్గ విష్ణుతో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని, బాధి తురాలిని సురక్షితంగా రక్షించామని పేర్కొ న్నారు. ఏ1 అనిల్‌కుమార్‌పై ఎన్డీపీఎస్ కేసుల తో సహా క్రిమినల్ చరిత్ర ఉన్నట్లు తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని తెలిపారు.

# రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరి దుర్మరణం





చిట్టమూరు, ఆగస్టు 11(సందేశం టైమ్స్): చిట్టమూరు మండలం మొలకలపూడి రోడ్డు మలుపు సమీపంలో సాయంత్రం రెండు బైక్‌లు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఓ మహిళ, ఇద్దరు పిల్లలకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు... పెళ్లకూరు మండలం పెన్నేపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణయ్య, ఆయన భార్య నవీనమ్మ, కుమారుడు కిషోర్, స్వర్ణ నాయుడుపేట మండల పరిధిలోని గొట్టిప్రోలులో చర్చికి వెళ్లారు. ప్రార్థనల అనంతరం తిరిగి ఇంటికి వస్తుండగా వాకాడు చర్చి కాంపౌండ్‌కు చెందిన కావలి కిరణ్ నాయుడుపేట నుంచి వాకాడుకు బైక్‌లో వెళ్తూ చిట్టమూరు మండలంలోని మొలకలపూడి మలుపు సమీపంలో వెంకటరమణయ్య కుటుంబ సభ్యుల ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో వెంకటరమణయ్య(40), కావలి కిరణ్ (36) తలలకు తీవ్రమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. నవీనమ్మ, కిషోర్, స్వర్ణలకు కాళ్లు, చేతులు విరిగిపోయాయి. తీవ్రంగా గాయపడిన వారిని నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఎస్ఐ చిన్న బలరామయ్య తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. వెంకటరమణయ్య, కిరణ్ మృతదేహాలను నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

# సాగర్‌కు మళ్లీ నీటి ఉధృతి



విజయపురిసౌత్ ఆగస్టు 11(సందేశం టైమ్స్):కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో ఎడతెరిపిలేని వానల కారణంగా వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఎగువనున్న ప్రాజెక్టులు ఇప్పటికే నిండి ఉండటంతో వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో నాగార్జున సాగర్‌కు భారీగా నీరు వచ్చిచేరుతోంది. ఈ క్రమంలో సాగర్ 8 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 64,800 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. గత వారం వరద తగ్గుముఖం పట్టడంతో గేట్లను మూసివేశారు. జూరాల ప్రాజెక్టుల ద్వారా 1,97,188 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వస్తుండగా కుడి, ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 65,842 క్యూసెక్కుల నీరు దిగువనున్న నాగార్జునసాగర్ జలాశయానికి విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా అదేమొత్తంలో నీరుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు నిల్వ ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,070 క్యూసెక్కుల నీటిని, కుడి కాల్వ ద్వారా 6465 క్యూసెక్కులను, ఎడమ కాల్వద్వారా 7518 క్యూసెక్కులను, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులను, లోలెవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కులను, మొత్తం రిజర్వాయర్ నుండి 1,09,952 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# ఈ చిన్నారులు కనిపించలేదా?



బేస్తవారపేట, ఆగస్టు 11(సందేశం టైమ్స్):ఆ కుటుంబంలో ముగ్గురు చిన్నారులు తల్లిదండ్రులను కోల్పోయిన అనాథలు. ఉండడానికి ఇల్లు లేదు. తిండి లేదు. దిక్కుతోచని స్థితిలో ఇంటింటికీ తిరుగుతూ ఎవరైనా అన్నం పెడితే తిని జీవిస్తున్నారు. అధికారులకు ఈ చిన్నారులు కనిపించలేదు. పీ-4 సర్వేలో వీరిని గుర్తించకపోవడం గమనార్హం. మండలంలోని జగ్గంబొట్ల కృష్ణాపురం గ్రామానికి చెందిన అరవీటి శ్రీనివాసులు, ఉమ అనే దంపతులు మూడేళ్ల క్రితం నెల రోజుల వ్యవధిలోనే ఒకరి తర్వాత మరొకరు అనారోగ్యంతో మృతి చెందారు. వారికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వారిలో భావన (13 ఏళ్లు) పెద్ద అమ్మాయి. తల్లిదండ్రులు చనిపోయాక భావన చెల్లి కీర్తన, తమ్ముడు యశ్వంత్‌కు పెద్ద దిక్కు యింది. వారిని చదివించాలని భావించి ఒక పక్క తానూ చదువుతూనే సెలవు రోజుల్లో కూలి పనులకు వెళ్తోంది. వచ్చిన డబ్బులతో చాలీచాలని జీవనం సాగిస్తున్నారు. కంభం మండలం నల్లగాల్వ గ్రామ పాఠశాలలో భావన, యశ్వంత్ 8వ తరగతి చదువుతున్నారు. కీర్తన 7వ తరగతి అభ్యసిస్తోంది. ముగ్గురూ నిత్యం 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి వీరే భోజనం వండుకొని తింటు న్నారు. నా అనేవారు లేక, వసతులు లేక, ఆర్థిక ఇబ్బం దులతో చిన్నారులు సతమతమవుతున్నారు. దీనస్థితిలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం పీ-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అయితే స్థానిక అధికారులు పీ-4 సర్వేలో నిర్లక్ష్యంగా ఉన్నారన్నది ఆ ముగ్గురు చిన్నారులను చూస్తే అర్థమవుతోంది. మండలంలో రెండో విడత పీ-4 సర్వేలో గుర్తించిన బంగారు కుటుంబాల్లో వారు ముగ్గురు ఉన్నారని ఎంపీడీవో ఏవీ రంగనాయకులు చెప్పారు.

# అసాంఘిక కార్యకలాపాలపై దాడులు



ఆగస్టు 11(సందేశం టైమ్స్):డీఎస్పీ సుంకర మురళీమోహన్ ఆధ్వర్యంలో సిఐ సిహెచ్.విద్యాసాగర్ పర్యవేక్షణలో అసాంఘిక కార్యకలాపాలపై మూకుమ్మడి సమన్వయ దాడులు నిర్వహిస్తున్నట్లు ఆలమూరు ఎస్ఐ జి.నరేష్, ఆత్రేయపురం ఎస్ఐ రాము, కొత్తపేట ఎస్ఐ సురేంద్ర అన్నారుఉదయం 5 నుంచి 8 గంటల వరకు జొన్నాడ తారకరామా కాలనీ లో అసాంఘిక శక్తులను గుర్తించడం కోసం నాలుగు వైపుల నుంచి ప్రత్యేక దాడులు వారు నిర్వహించారు. ఈ దాడులలో రికార్డులు లేని 25 బైకులు, నాలుగు కార్లు గుర్తించి వాటిని స్టేషన్‌కి తరలించారు. పోలీసులు మాట్లాడుతూ ఈ కార్డెన్ సెర్చ్‌లో ఏ ఒక్కరు తప్పించుకోకుండా ఏరియల్ సర్వే కోసం డ్రోన్ కెమెరాలను వినియోగించామన్నారు. అలాగే ఈ దాడులలో అనధికారికంగా కలిగినట్లు గుర్తించిన వాహనాలకు సంబంధిత యజమానులు రికార్డులు అందజేసినట్లయితే వారికి వాహనాన్ని తిరిగి ఇస్తామని అన్నారు. లేనిపక్షంలో మొత్తం వాహనాలను సీజ్ చేసి రికార్డులను ఉన్నతాధికారులకు నివేదిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సూర్యచంద్రరావు, 25 మంది పోలీసులు పాల్గొన్నారు.

# డొంక రోడ్డు ధ్వంసంపై రైతులు ఆగ్రహం



పల్నాడు జిల్లా ఆగస్టు 11(సందేశం టైమ్స్): ప్రజా ప్రతినిధులు, అధికారులు మాకు తెలుసునని, మా పొలంలో గుండా రోడ్డు వేస్తే ఊరుకునేది లేదంటూ పొలంలో వేసిన డొంక రోడ్డును ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో రైతులు నిరసన చేపట్టారు. ధ్వంసం చేసిన డొంక రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా నరసరావుపేట మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పులిమి రామిరెడ్డి మాట్లాడుతూ గతేడాది పాలపాడు గ్రామం నుండి అన్నవరం గ్రామం వరకు పొలాల్లో 3 కిలోమీటర్ల మేర చిన్న, సన్నకారు రైతులు పొలాలకు వెళ్లేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి డొంక రోడ్డు నిర్మాణం కోసం భూమి ఇచ్చారని చెప్పారు. దీంతోపాటు చందాలు వేసుకుని మార్గం ఏర్పాటు చేసుకున్నారన్నారు. కొన్నేళ్ల క్రితం ఉద్యోగ రీత్యా పాలపాడులో ఉన్న సమయంలో గ్రామంలో కొంత భూమిని కొనుగోలు చేసిన గుంటూరుకు రావిపాటి నాగేశ్వరరావు పొలంలో రోడ్డు నిర్మించగా ఇప్పటికే అనేక మార్లు రోడ్డు ధ్వంసం చేశారని, దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ధ్వంసం చేసిన రోడ్డును పున్న నిర్మిస్తే రైతులపై కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారన్నారు.

# పురిటినొప్పులతో బాధపడుతున్న భార్యను రెండు కిలోమీటర్లు మోసుకెళ్లిన భర్త




నాగల్‌గిద్ద, ఆగస్టు 11(సందేశం టైమ్స్):భార్య పురిటినొప్పులతో బాధపడుతుండటం.. రోడ్డుపై బురదతో తండాకు 108 వాహనం రాలేని పరిస్థితి ఏర్పడటంతో ఆమె భర్త ఆమెను రెండు కిలోమీటర్లు మోసుకెళ్లాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా నాగల్‌గిద్ద మండలం శాంతినగర్‌తండా పంచాయతీ పరిధిలోని మున్యానాయక్‌తండాలో జరిగింది. తండాకు చెందిన కౌసల్యబాయి (26) నిండు గర్భిణి.. ఆమెకు పురిటినొప్పులు రావడంతో కుటుంబసభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ వెంటనే బయలుదేరినప్పటికీ ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు బురదమయంగా మారడంతో వారి తండాకు రెండు కిలోమీటర్ల దూరంలోనే ఆగిపోయింది. భార్యకు పురిటినొప్పులు ఎక్కువ కావడంతో భర్త వాసుదేవ్ ఆమెను అంబులెన్స్ వద్దకు మోసుకెళ్లేందుకు నిర్ణయించుకొని బయలుదేరాడు. అయితే ఆమెకు పురిటినొప్పులు ఎక్కువై మార్గమధ్యలోనే ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఆమె వద్దకు నడుచుకుంటూ చేరుకున్న 108 సిబ్బంది ఆమెను చేతులపై తీసుకెళ్లి వాహనంలోకి ఎక్కించి, కర్‌సగుత్తిలోని ప్రభుత్వ ఆసత్రికి తరలించారు. తల్లి, బిడ్డను పరీక్షించిన వైద్యులు వారు క్షేమంగా ఉన్నారని తెలిపారు. కాగా, అధికారులు, నేతలు ఇప్పటికైనా స్పందించి రోడ్డుసౌకర్యం కల్పించాలని తండా వాసులు కోరారు.

# తొర్రూర్‌లో గజం రూ.67,500



ఆగస్టు 11(సందేశం టైమ్స్): హైదరాబాద్ నగరంలో సొంతింటి కల సాకారం చేసుకునే వారి కోసం ఓపెన్ ప్లాట్లకు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ నిర్వహించిన వేలంలో అనూహ్య స్పందన లభించింది. ఔటర్ రింగు రోడ్డు పరిధిలోని తొర్రూర్‌లో గజం స్థలం రూ.65,700 పలికిందని కార్పొరేషన్ ఎండీ గౌతమ్ ఓ ప్రకటనలో వెల్లడించారు. 300-450 చదరపు గజాల నిడివితో ఉన్న 100 ప్లాట్లకు అబ్దుల్లాపూర్‌మెట్‌లోని ఓ ఫంక్షన్ హాలులో వేలం నిర్వహించినట్లు పేర్కొన్నారు. చదరపు గజానికి రూ.25 వేలుగా రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ధర నిర్ణయించింది. వీటిలో కార్నర్ ప్లాట్లకు డిమాండ్ లభించింది. దాదాపు 24 కార్నర్ ప్లాట్‌లలో ఒక్కొక్కదానికి గజం రూ.67,500 చొప్పున ధర పలికిందని గౌతమ్ వెల్లడించారు. మొత్తం 100 ప్లాట్‌లకు సగటున గజం రూ.33వేల చొప్పున ధర వచ్చిందన్నారు. వేలం ద్వారా రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కు రూ.105కోట్ల మేర ఆదాయం వచ్చిందని, వేలం ప్రక్రియలో 240 మంది బిడ్డర్లు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

# మద్యం మత్తులో యువకుడి వీరంగం.. బాటిల్ తో దాడి ఘటనలో ముగ్గురికి గాయాలు



వినాయక నగర్, ఆగస్టు 11(సందేశం టైమ్స్): మద్యం మత్తులో ఉండి ఓ యువకుడు సీసా పగలగొట్టి ముగ్గురిని పొడిచి గాయపరిచిన ఘటన నిజామాబాద్ రూరల్ పరిధిలో చోటుచేసుకుంది. నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుపన్ పల్లి ప్రాంతంలో రాత్రి చోటు చేసుకున్న ఘటన వివరాలను పోలీసులు వెల్లడించారు. గోపనపల్లి గ్రామానికి చెందిన మదన్ అనే యువకుడు రాత్రి మద్యం సేవించి గ్రామంలోని ఓ కిరాణా షాపు షట్టర్ పక్కన నిద్రించాడు.%అదే సమయంలో అదే గ్రామానికి చెందిన శైలేందర్, అనిల్ ఇద్దరు యువకులు అక్కడికి రావడంతో మద్యం మత్తులో పడుకుని ఉన్న మదన్ కు వారి కాలు తగిలింది. దీంతో అగ్రహంతో ఊగిపోయిన మదన్ అక్కడ ఉన్న కల్లు సీసా పగలగొట్టి ఆ ఇద్దరిని వెంబడించి ఆ సీసాతో దాడి చేసి వారిని గాయపరిచాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన అనిల్ సహోదరి అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో ఆమెపై సైతం దాడి చేశాడు. ఈ దాడిలో ముగ్గురు గాయాల పాలవడంతో గ్రామస్తులు వారిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై దీపిక నిజామాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎహెచ్‌వో మహమ్మద్ ఆరిఫ్ మదన్‌పై అత్యాయత్నం కేసు నమోదు చేశారు. అయితే దాడి ఘటన అనంతరం నిందితుడు గ్రామంలో లేడని పరార్ లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పరార్ లో ఉన్న నిందితుడు కోసం గాలింపు చర్యలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# హైవేపై వాహనాల రద్దీ



చౌటుప్పల్ టౌన్/కొండపాక, ఆగస్టు 11(సందేశం టైమ్స్): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని హైదరాబాద్-విజయవాడ 65వ నంబరు జాతీయ రహదారిపై వాహనాల రద్దీ కొనసాగింది. రాఖీ పండుగ, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు ఉండడంతో పట్టణం కిటకిటలాడింది. హైవేపై ఇరు వైపులా వాహనాలు బారులు తీరగా, సర్వీస్ రోడ్లతోపాటు భువనగిరి, మునుగోడు వెళ్లే రహదారులు బైకులు, పాదచారులతో నిండిపోయాయి. హైవేపై జంక్షన్ల వద్ద దాటాలంటే 10-15 నిమిషాలు ఎదురుచూడాల్సి వచ్చింది. రాఖీ పండుగకు వెళ్లిన హైదరాబాదీలు సాయంత్రం నుంచి తిరుగు పయనమయ్యారు. ఇక ఆర్టీసీ బస్సులూ ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ఈ క్రమంలోనే హైవేపై ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ఇటు సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ టోల్‌ప్లాజా వద్ద కూడా వాహనాల రద్దీ కొనసాగింది. రాఖీతో పాటు వరుస సెలవులు రావడంతో సొంతూళ్లకు వెళ్లిన వారంతా తిరిగి హైదరాబాద్ బాట పట్టారు. దీంతో సుమారు 2 కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి.

# రేకొండలో పందుల దాడిలో వృద్ధురాలికి గాయాలు



చిగురుమామిడి, ఆఆగస్టు 11(సందేశం టైమ్స్): చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామంలో దుడ్డేల పోచమ్మ వృద్ధురాలిపై పందులు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచాయి. గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న వృద్ధురాలు కిరాణా షాప్ కి వెళ్లి తిరిగి వస్తుండగా పందులు ఒకేసారి దాడి చేయడంతో పోచమ్మకు గాయాలయ్యాయి. %గమనించిన స్థానికులు, కుటుంబీకులు ఆమెను వెంటనే 108 వాహనంలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గ్రామంలో కోతుల బెడద తట్టుకోలేకపోతున్నామని, దానికి తోడు పందుల బెడద ఎక్కువైందని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

# చిన్నారి వైద్యానికి లిటిల్ సోల్జర్స్ టీమ్ ఆర్థిక సాయం



నకిరేకల్, ఆగస్టు 11(సందేశం టైమ్స్):నకిరేకల్‌కి చెందిన లిటిల్ సోల్జర్స్ టీం రక్షా బంధన్ రోజు చిన్నారి పాప వైద్య చికిత్సకు సాయం అందించి పెద్ద మనస్సు చాటుకుంది. జనగామ జిల్లా ఘన్పూర్ మండలం ఇప్పగూడెంకు చెందిన దీకొండ ప్రభాకర్ అనూషల కూతురు ప్రణవి (3) న్యూమోనియా, హార్ట్ బ్లాక్ సమస్యతో బాధపడుతుంది. రోజు డయాలసిస్‌తో హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌లో గల అంకుర హాస్పిటల్ చికిత్స పొందుతుంది. డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారన్న విషయం తెలిసిన నకిరేకల్‌కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ మిత్రులు ఆస్పత్రికి వెళ్లి పాప చికిత్సకు రూ.22,200 సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవర నరేశ్, కర్నాటి నరేశ్, బట్టిపల్లి వెంకన్న, బొల్లేని నవీన్, బాణోతు రవి పాల్గొన్నారు.

# ధర్మపురిలో చిరుత కలకలం..!.. భయాందోళనలో ప్రజలు




ధర్మపురి ఆగస్ట 11(సందేశం టైమ్స్):ధర్మపురి నుండి కమలాపూర్ రోడ్డులో గల పెట్రోల్ బంక్ సమీపంలో గల పోచంపంపు ఏరియాలో ఉన్న పంటపొలాల్లో చిరుతపులి కలకలం సృష్టించింది. రెండు, మూడు రోజుల నుండి ఈ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లుగా రైతులు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఫారెస్ట్ బీట్ అధికారి జీవన్, సిబ్బంది చిరుత తిరిగినట్లు రైతులు తెలిపిన ప్రదేశాలను ఆదివారం పరిశీలించారు. అయితే పొలాల గట్లపై, ఇటుకబట్టీల వద్ద చిరుత సంచారం అనవాళ్లు, కాలివేళ్ల ముద్రలను సేకరించారు. అయితే జంగపల్లి, పులి పిల్లులు కూడా దూరం నుండి చూస్తే చిరుత పోలికలతోనే ఉంటాయని, ఏదీ ఏమైనప్పటికీ ధర్మపురి, రామయ్యపల్లి, కమలాపూర్, నాగారం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.%పొలాల వద్దకు వెలితే గుంపులుగా వెళ్లాలని, పనిచేసే ప్రదేశాల్లో కూడా గుంపులుగా కూడి పనులు చేసుకోవాలన్నారు. వెంట శునకాలను తీసుకువెళ్లాలని అవి అడవి జంతువుల వాసనతో పసిగట్టి గట్టిగా అరుస్తాయన్నారు. శివారు ప్రాంతాల్లో ఏ జంతువు కనిపించినా పరుగెత్తవద్దని, వాటిని వెల్లగొట్టే ప్రయత్నం కూడా చేయవద్దని. ఇలా చేస్తే అవి మీదపడే ప్రమాదం ఉందన్నారు. వాటిని ఏమీ అనకుండా గమనిస్తూ ఉంటే అవే వెళ్లిపోతాయన్నారు. పొలాల వద్దనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంటికి చేరాలని సూచించారు.

# పైసలు..పైరవీలతోనే.. రేషన్‌కార్డులు!

**రేషన్‌కార్డుల దరఖాస్తుల పరిశీలనలో తీవ్ర జాప్యం..**

**జిల్లా వ్యాప్తంగా పెద్దసంఖ్యలో పెండింగ్ దరఖాస్తులు..**

**అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం శూన్యం**



రంగారెడ్డి, ఆగస్టు 11(సందేశం టైమ్స్):నగరశివార్లలో విస్తరించి ఉన్న రంగారెడ్డిజిల్లాలో రేషన్‌కార్డుల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డబ్బులు, పైరవీలు ఉంటేనే దరఖాస్తులు ముందుకెళుతున్నాయని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని రంగారెడ్డిజిల్లాలో నివాసముంటున్న అనేకమంది పేదప్రజలు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. రేషన్‌కార్డులు తీసుకుంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులం అవుతామని భావించి ప్రజలు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నారు.%దరఖాస్తుల పరిశీలనతో పాటు రేషన్‌కార్డుల కోసం అర్హులను గుర్తించే ప్రక్రియలో ఆర్‌ఐలు, రెవెన్యూ సిబ్బంది కీలకంగా మారారు. ఈ నేపథ్యంలోనే పైరవీలుపైసలున్నవారికే అధికారులు రేషన్‌కార్డుల కోసం సిఫార్సు చేస్తున్నారని ఆరోపణలొస్తున్నాయి. దీంతో హైదరాబాద్ శివార్లలోని సరూర్‌నగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, బాలాపూర్, రాజేంద్రనగర్, గండిపేట్, శంకర్‌పల్లి, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో రేషన్‌కార్డుల కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తులను పరిశీలించి రేషన్‌కార్డుల కోసం అర్హులుగా గుర్తించే ప్రక్రియలో డబ్బులు, లేదా పైరవీలు ఉన్నవారికే పనులు జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. రేషన్‌కార్డుల కోసం శివారు మండలాల్లోని ప్రజలు ప్రతిరోజూ పెద్ద ఎత్తున తహసీల్దార్ కార్యాలయాలకు క్యూ కడుతున్నారు.



# క్రీడావార్తలు



## ఐపీఎల్ పై అభిమాని ప్రశ్న.. ధోనీ ఫన్నీ రిప్లై..



టీమిండియా మాజీ లెజెండ్ ఎంఎస్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలిగి ఐదేళ్లు పూర్తయింది. అయితే ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరపున మాత్రం ధోనీ ఆడుతున్నాడు. ధోనీని తమిళ అభిమానులు ఎంతగానో అభిమానిస్తారు. ధోనీని పసుపు రంగు జెర్సీలో చూసి మురిసిపోతారు. ధోనీ ఎప్పటికీ ఐపీఎల్ ఆడుతూనే ఉండాలని కోరుకుంటారు. అయితే మోకాలి నొప్పితో బాధపడుతున్న ధోనీ వచ్చే సీజన్ ఆడతాడో, లేదో ఇంకా క్లారిటీ లేదు.తాజాగా ధోనీ ఓ కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఆ కార్యక్రమంలో ధోనీకి వచ్చే ఐపీఎల్లో ఆడతారా? అనే ప్రశ్న ఎదురైంది. వ్యాఖ్యాతల నుంచి వచ్చిన ఆ ప్రశ్నకు ధోనీ స్పందిస్తూ.. 'వచ్చే సీజన్ ఆడతానో లేదో తెలియదు. అయినా అందుకు ఇంకా చాలా సమయం ఉంది. డిసెంబర్‌లో నిర్ణయం తీసుకుంటా. ఇప్పుడే చెప్పడం సరైంది కాదు' అని ధోనీ చెప్పాడు. ఆ సమయంలో ఓ అభిమాని.. 'మీరు తప్పకుండా ఆడాలి సర్' అని అరిచాడు. దానికి ధోనీ స్పందిస్తూ.. 'నా మోకాలు నొప్పిగా ఉంది. దానిని ఎవరు భరిస్తారు' అని సరదాగా ప్రశ్నించాడు.

## నిషా ముస్కాన్ రాహుల్ పసిడి పంచ్



బ్యాంకాక్ : ఆసియా అండర్-19 చాంపియన్‌షిప్‌లో ఆదివారం ముగ్గురు భారత బాక్సర్లు స్వర్ణ పతకాలు కొల్లగొట్టారు. మహిళల 54 కి. విభాగంలో ఫైనల్లో నిషా 4-1తో సిరు యాంగ్ (చైనా)ను చిత్తు చేసి పసిడి పతకం దక్కించుకుంది. మహిళల 57 కి. కేటగిరీ తుదిపోరులో ముస్కాన్ 3-2తో అయజన్ ఎర్మెక్ (కజకిస్థాన్)ను ఓడించి స్వర్ణం సొంతం చేసుకుంది. పురుషుల 75 కి. టైటిల్ ఫైట్‌లో రాహుల్ కుందు 4-1తో మహ్మదన్ (ఉజ్బెకిస్థాన్)పై గెలిచి బంగారు పతకం చేజిక్కించుకున్నాడు. మౌసమ్ సుహాగ్ (65 కి.), హేమంత్ సంగ్వాన్ (90 కి.) అంతిమ పోరులో పరాజయంతో రజత పతకాలు అందుకున్నారు. అండర్-19 విభాగంలో భారత్ మొత్తం 14 (3-7-4) పతకాలతో అదరగొట్టింది. బరిలోకి దిగిన 10 మంది మహిళా బాక్సర్లలో తొమ్మిదిమంది పతకాలు గెలుపొందడం విశేషం. ఇందులో రెండు స్వర్ణ, ఐదు రజత, రెండు కాంస్య పతకాలున్నాయి. అండర్-22 విభాగంలో భారత్ 13 పతకాలు ఖాయం చేసుకుంది. సోమవారం జరిగే ఫైనల్స్‌లో మనోళ్లు ఐదుగురు తలపడనున్నారు. అండర్-19, అండర్-22 కేటగిరీల్లో భారత్ తరపున మొత్తం 40 మంది బాక్సర్లు బరిలో నిలిచారు.

## ఆసియా కప్ 2025 టీ20లో శుభ్‌మాన్ గిల్ రీఎంట్రీ.. హార్దిక్ పాండ్యాకు ఛాన్స్ లేదా?



%ఆసియా కప్ 2025 టీ20 టోర్నీ దగ్గర పడుతోంది. ఈ నేపథ్యంలో టీమిండియాలో ఎవరు రాణిస్తారు? ఎవరు కొత్తగా ఎంట్రీ ఇస్తారనే టాక్ ఇప్పుడు ఫుల్ స్వింగ్‌లో ఉంది. ఈ క్రమంలోనే యంగ్ స్టార్ శుభ్‌మాన్ గిల్ గురించి ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ వచ్చింది. గిల్ ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో కెప్టెన్‌గా అద్భుతమైన ప్రదర్శన చేశాడు. ఈ ప్రారంభం తర్వాత, అతని కెప్టెన్సీ, అలాగే బ్యాటింగ్‌కి మరింత ఛాన్స్ వచ్చింది.దీంతో రేపటి ఆసియా కప్ 2025లో గిల్, టీ20లో వైస్-కెప్టెన్‌గా ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఏడాది సూర్యకుమార్ యాదవ్ ఫిట్‌గా ఉంటాడని భావిస్తున్నందున, గిల్ అతని వైస్ కెప్టెన్?గా ఉంటాడని భావిస్తున్నారు. ఇప్పుడు ప్రశ్న ఏంటంటే, గిల్ టీ20లో ఓపెనర్‌గా ఆడతాడా లేక నెంబర్ 3 స్పాట్‌లో దిగతాడా? ఎందుకంటే, ఇటీవల అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ ఓపెనింగ్‌లో ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. వీళ్లిద్దరూ టీ20లో బ్యాటింగ్‌తో ఆకట్టుకుంటున్నారు. మరి గిల్‌ని ఎక్కడ ఫిట్ చేస్తారో చూడాలి.మరోవైపు హార్దిక్ పాండ్యా గత కొన్ని సీజన్లలో మంచి ఫామ్ చూపిస్తున్నాడు. అయితే, 2025 ఆసియా కప్ టీమ్‌లో అతనికి ఎలాంటి ప్రాధాన్యం ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. టీమ్ ఎంపికలు, ప్లేయర్ల ఫిట్‌నెస్, ఫామ్‌ను బట్టి అతనికి చోటు దక్కుతుందో లేదో నిర్ణయించబడుతుంది.హార్దిక్ ఉంటే, టీమ్ బాలన్స్ అవుతుందని చెప్పవచ్చు. ఎందుకంటే అతను బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలోనూ సత్తా చాటగలడు. కానీ ఈసారి యువ ఆటగాళ్లు ఎక్కువగా దృష్టిలో ఉన్నారు కాబట్టి, అతని స్థానం విషయంలో పోటీ తీవ్రంగా ఉంటుందని క్రీడా వర్గాలు అంటున్నాయి. ఈ నేపథ్యంలో సెలక్షన్ టీమ్ అతని గురించి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరి.గిల్ ఇప్పటికే ఒడీఐ టీమ్‌కి వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో కెప్టెన్‌గా మంచి ప్రదర్శన చేశాడు. చాలామంది అతన్ని 2027 ఒడీఐ వరల్డ్ కప్‌కి ఇండియా కెప్టెన్‌గా చూస్తున్నారు. ఇదిలా ఉంటే, ఆస్ట్రేలియాలో ఈ అక్టోబర్‌లో జరిగే మూడు ఒడీఐ మ్యాచ్‌లు కోహ్లీ, రోహిత్‌లకు ఆ ఫార్మాట్‌లో చివరివి కావొచ్చని తెలుస్తోంది. వీళ్లిద్దరూ 2027 వరకూ ఆడాలంటే విజయ్ హజారే ట్రోఫీలో ఆడాలని సెలెక్టర్లు షరతు విధించారట.

## ఫామ్‌లో ఉంటే ఆడించాలి



న్యూఢిల్లీ: టెస్టు, టీ20 ఫార్మాట్ల నుంచి వైదొలిగి కేవలం వన్డేలకే పరిమితమైన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల కెరీర్‌పై ఊహాగానాలు వెలువడుతున్నాయి. అక్టోబరులో ఆసీస్ టూర్ తర్వాత ఈ జోడీ పూర్తిగా క్రికెట్‌కు దూరమవుతారని అంటున్నారు. ఈనేపథ్యంలో మాజీ కెప్టెన్ గంగూలీ వారికి మద్దతుగా నిలిచాడు. 'వారి రిటైర్మెంట్ వార్తలపై నేనేమీ స్పందించను. ఎప్పుడు వైదొలుగుతారనేది చెప్పడం కష్టం. కానీ ఫామ్‌లో ఉన్నంతకాలం కొనసాగించడమే మంచిది. వన్డే ఫార్మాట్‌లో విరాట్, రోహిత్‌ల రికార్డు అద్భుతంగా ఉంది' అని దాదా గుర్తుచేశాడు. గతేడాది టీ20 వరల్డ్‌కప్ తర్వాత పొట్టి ఫార్మాట్‌కు, ఇటీవలి ఇంగ్లండ్ పర్యటనకు ముందే టెస్టు ఫార్మాట్‌కు ఈ స్టార్ బ్యాటర్లు వీడ్కోలు పలికారు.

## మురళీ అన్నూలకు స్వర్ణాలు




భువనేశ్వర్: వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ బ్రాంజ్ లెవెల్ ఈవెంట్‌లో భారత అథ్లెట్లు సత్తా చాటారు. ఆదివారం ఒక్క రోజుపాటు జరిగిన ఈ పోటీల్లో ఫేవరెట్లుగా బరిలోకి దిగిన లాంగ్ జంపర్ మురళీ శ్రీశంకర్, స్టార్ స్ప్రింటర్ అనిమేష్ కుజుర్, వెటరన్ జావెలిన్ త్రోయర్ అన్నూ రాణి అంచనాలను నిలబెట్టుకున్నారు. 17 దేశాల నుంచి 150 మంది అథ్లెట్లు పాల్గొనగా, వీరంతా 19 ఈవెంట్స్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. భారత్ నుంచే మొత్తంగా 90 మంది ఆటగాళ్లు ఉండడం విశేషం. అలాగే ఇది ఇన్విటేషనల్ టోర్నీ కావడంతో భారత్ నుంచి పాల్గొన్న అథ్లెట్లంతా వ్యక్తిగత విభాగాల్లో తమ రాష్ట్రాలు, పనిచేసే సంస్థల తరపున బరిలోకి నిలిచారు. లాంగ్‌జంపలో మురళీ శ్రీశంకర్‌కు కాస్త పోటీ ఎదురైనా చివరిదైన ఆరో రౌండ్‌లో అత్యధికంగా 8.13మీ. దూరం దూకి స్వర్ణం సాధించాడు. మొత్తంగా తను రెండుసార్లు ఫౌల్ అయ్యాడు. అయితే టోక్యో వరల్డ్ చాంపియన్‌షిప్సకు అర్హత దూరాన్ని (8.27మీ) మాత్రం మురళీ అందుకోలేకపోయాడు. యూపీకి చెందిన 17 ఏళ్ల షానవాజ్ ఖాన్ (8.04మీ), కర్ణాటక అథ్లెట్ లోకేష్ సత్యనాథన్ (7.85మీ) రెండు, మూడో స్థానాల్లో నిలిచారు. అలాగే అందరి దృష్టిని ఆకర్షించిన స్టార్ జావెలిన్ త్రోయర్, ఆసియా గేమ్స్ చాంపియన్ అన్నూ రాణి 62.01మీ. దూరం బల్లెం విసిరి టాప్‌లో నిలిచింది.

## రమేష్ కు చారిత్రక కాంస్యం



చెన్నై: ఆసియా సర్ఫింగ్ చాంపియన్‌షిప్స పురుషుల ఓపెన్ విభాగంలో రమేష్ బుధియాల్ కాంస్యపతకం సాధించా డు. తద్వారా ఈ పోటీలలో పతకం అందుకున్న తొలి భా రత సర్ఫర్‌గా చరిత్ర సృష్టించాడు. మొత్తం 12.60 పాయింట్లతో రమేష్ తృతీయ స్థానం దక్కించుకున్నాడు. కొనోవా (కొరియా) స్వర్ణం (15.17 పాయింట్లు) సొంతం చేసుకోగా, పజర్ (ఇండోనేసియా-14.57 పాయింట్లు) రజతం కైవసం చేసుకున్నాడు. మహిళల ఓపెన్ కేటగిరీలో మత్సునో (జపాన్, 14.90) స్వర్ణం, సాటో (జపాన్, 13.70) రజతం, ఇసబెల్ హిగ్స్ (థాయ్‌లాండ్, 11.76) కాంస్యం గెలుపొందారు.

## కిర్మాణీ నాకు స్ఫూర్తి



దిగ్గజ క్రికెటర్, 1983 వరల్డ్‌కప్ హీరో సయ్యద్ కిర్మాణీ తనలాంటి ఎందరో క్రికెటర్లకు స్ఫూర్తిగా నిలిచారని మహ్మద్ సిరాజ్ అన్నాడు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కిర్మాణీ ఆత్మకథ 'స్టంప్డ్' పుస్తక ఆవిష్కరణకు సిరాజ్ ముఖ్య అతిథిగా విచ్చేశాడు. ఈ సందర్భంగా సిరాజ్ మాట్లాడుతూ టీమిండియా 1983 వన్డే ప్రపంచకప్ గెలిచేనాటికి తాను పుట్టలేదని, కానీ తాను క్రికెట్ ఆడడం ప్రారంభించినప్పటి నుంచి ఆయన గురించి గొప్పగా విని స్ఫూర్తి పొందానని చెప్పాడు. 1983 వరల్డ్‌కప్ నెగ్గిన భారత జట్టు సభ్యుడు మొహిందర్ అమర్‌నాథ్ మాట్లాడుతూ కిర్మాణీతో కలిసి తాను పాఠశాల స్థాయి నుంచే క్రికెట్ ఆడానని చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నాడు. మహ్మద్ అజరుద్దీన్ మాట్లాడుతూ తాను చూసిన అత్యుత్తమ వికెట్‌కీపర్ కిర్మాణీనేనని చెప్పాడు. కాగా ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినప్పుడు, ఆయన టీవీ చూడడం ప్రారంభించేసరికి క్రికెటర్లలో కపిల్‌దేవ్, తాను తప్ప మరెవరూ తెలియదని, మీరు మాకు అంత పెద్ద ఐకానిక్ ప్లేయర్ అని చెప్పేసరికి సంతోషం పట్టలేకపోయానని కిర్మాణీ చెప్పాడు.

## టైటిల్ పోరుకు హరియాణా జార?ండ్



కాకినాడ : జాతీయ జూనియర్ మహిళల హాకీ టైటిల్ కోసం హరియాణా, జార?ండ్ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఆదివారం ఇక్కడ జరిగిన తొలి సెమీఫైనల్లో హరియాణా 3-0తో ఛత్తీసగఢ్‌పై విజయం సాధించింది. కెప్టెన్ శశి (8వ నిమిషం), సుప్రియ (45, 47 ని.) హరియాణా తరపున గోల్స్ చేశారు. రెండో సెమీసలో జార?ండ్ 3-0తో ఉత్తరప్రదేశ్‌ను ఓడించింది. స్వీటీ (13వ ని.), రీనా (56), కెప్టెన్ రజని (59) జార?ండ్‌కు గోల్స్ అందించారు. ఫైనల్ సోమవారం జరుగుతుంది. కాగా మూడో స్థానం కోసం ఛత్తీస్ గఢ్, ఉత్తరప్రదేశ్ తలపడతాయి.

# బిజినెస్



## ఈ తేదీకి ముందే ఐటీఆర్ దాఖలు చేయండి

## ఆలస్య రుసుమును తప్పించుకోండ




మళ్లీ ఆగస్టు నెల వచ్చేసింది. అంటే ఆదాయపు పన్ను రిటర్న్ (%×ు= ఖీఱశ్రీఱఅస్త్ర% 2025) దాఖలు చేసే సమయం మళ్లీ వచ్చేసినట్లే. ప్రతి పన్ను చెల్లించే వ్యక్తి తన ఆదాయం, పెట్టుబడులు, మినహాయింపులు, ఖర్చులు మొదలైనవి సరిగ్గా చూపిస్తూ, పన్ను విభాగానికి నివేదిక ఇవ్వాల్సిన బాధ్యత ఉంది. %ఇది కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాదు, భవిష్యత్తులో అనేక ఆర్థిక ప్రయోజనాలను పొందేందుకు కీలకమైనది. అయితే ఈసారి %×ు=% దాఖలులో కొన్ని ముఖ్యమైన మార్పులు, శ్రద్ధ వహించాల్సిన అంశాలు ఉన్నాయి. వాటిని పట్టించుకోకపోతే జరిమానాలు, జాప్యాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం.

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు..

## ఈ రోజు టాప్ స్టాక్స్ ఇవే..




గత వారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు ఈ వారాన్ని సానుకూలంగా ప్రారంభించాయి. గత వారం వరుస నష్టాలతో 80 వేల దిగువకు పడిపోయిన సెన్సెక్స్ ఈ రోజు మళ్లీ కోలుకుంది. కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ మళ్లీ 80 వేల మార్క్‌ను దాటింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు విషయంలో గుడ్ న్యూస్ వచ్చే అవకాశం ఉందన్న వార్తలు వస్తుండడం కాస్త సానుకాలాంశంగా కనిపిస్తోంది. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో ఉన్నాయి గత శుక్రవారం ముగింపు (79, 857)తో పోల్చుకుంటే సోమవారంవారం ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత పైకి ఎగబాకింది. పలు రంగాలు లాభాల్లో సాగుతున్నాయి. ప్రస్తుతం ఉదయం 10:150 గంటల సమయంలో సెన్సెక్స్ 196 పాయింట్ల లాభంతో 80, 054 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 61 పాయింట్ల లాభంతో 24, 425 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో భారత్ డైనమిక్స్, సోలార్ ఇండస్ట్రీస్, అశోక్ లేలాండ్, మాజగాన్ డాక్, టాటా మోటార్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. పీజీ ఎలక్ట్రోప్లాస్ట్, అంబర్ ఎంటర్‌ప్రైజెస్, వోల్టాస్, పీఐ ఇండస్ట్రీస్, ఎల్ఐసీ ఇండియా షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 210 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 265 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 87.52గా ఉంది.

## నెక్సాకు పదేళ్లు



న్యూఢిల్లీ: మారుతి నెక్సా షోరూమ్‌ల నెట్‌వర్క్ ప్రారంభమై పదేళ్లు పూర్తయింది. పదో వార్షికోత్సవ సందర్భంగా కంపెనీ బహుళ జనాదరణ పొందిన ప్రీమియం ఎస్‌యూవీ గ్రాండ్ విటారాకు స్పెషల్ ఎడిషన్ 'ఫాంటమ్ బ్లాక్'ను మార్కెట్లోకి తెచ్చింది. ఈ కారు ఎక్స్ షోరూమ్ ప్రారం భ ధర రూ.11.42 లక్షలు. ఈ కారు ప్రత్యేకమైన మ్యాట్ బ్లాక్ కలర్ ర్యాప్‌లో, స్ట్రాంగ్ హైబ్రిడ్ ఆల్ఫాం వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. పనోరమిక్ సన్‌రూఫ, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, అధునాతన స్మార్ట్‌ప్లే ప్రోం ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే, కారియన్ ప్రీమియం సౌండ్ సిస్టమ్ వంటి ఆధునిక ఫీచర్లు ఈ కారులో ఉన్నాయి. 6 ఎయిర్ బ్యాగులు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్, ఏబీఎసంఈబీడీ, హిల్ హోల్డ్ కంట్రోల్, 360 డిగ్రీ వ్యూ కెమెరా వంటివి దీని ప్రత్యేక ఆకర్షణలు.

## ఈ రోజు మీ నగరంలో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..




భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం ధరలు మళ్లీ ఆల్‌టైమ్ గరిష్టం వద్ద ట్రేడ్ అవుతున్నాయి . ఈ నేపథ్యంలో ఈ రోజు (ఆగస్ట్ 11న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 03, 030కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 94, 440కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే బంగారం ధర స్వల్పంగా తగ్గింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 03, 180కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 94, 590కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 03, 030కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 94, 440కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే వంద రూపాయల మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

## మార్కెట్లు పైకా కిందకా



దేశీయ స్టాక్ మార్కెట్లకు ఈ వారం అత్యంత కీలకంగా మారనుంది. కొన్నేళ్ల తర్వాత నిఫ్టీ వరుసగా ఐదు వారాలు నెగిటివ్‌గా ముగిసింది. ఏదేమైనా నిర్ణయాత్మక గమనం వైపు సంకేతాలు వస్తే మంచి ర్యాలీకి అవకాశం ఉంటుంది. దాదాపుగా 15 సెషన్ల తర్వాత ఎఫ్ఐఐలు గత శుక్రవారం రూ.1,932 కోట్ల నిధులు ఇన్వెస్ట్ చేయడం సానుకూలాంశం. గత వారం మీడియా, పీఎస‌యూ బ్యాంక్, మెటల్ మినహా అన్ని రంగాల సూచీలు నష్టాల్లోనే ముగిశాయి.ఎల్ఐసీ: ప్రస్తుతం ఈ షేర్లు కీలక శ్రేణి రూ.900 పరిధిలో కదలాడుతున్నాయి. రిలేటివ్ స్ట్రెంత్ క్రమంగా పెరుగుతోంది. తాజా ఫలితాలు బాగుండడంతో ఇన్వెస్టర్ల ఆసక్తి పెరిగింది. గత శుక్రవారం 3.2్న లాభంతో రూ. 912 వద్ద ముగిసిన ఈ కౌంటర్లో మదుపరులు రూ.1050 టార్గెట్ ధరతో రూ.900 వద్ద పొజిషన్లు తీసుకోవచ్చు. రూ. 875 వద్ద స్టాప్‌లాస్ పెట్టుకోవాలి.బీపీసీఎల్: నెల రోజులుగా ఈ షేర్లు డౌన్‌ట్రెండ్‌లో పయనిస్తున్నా.. రిలేటివ్ స్ట్రెంత్ మాత్రం పెరుగుతోంది. షార్ట్ టర్మ్ మూమెంటమ్ క్రమంగా పుంజుకుంటోంది. చివరి ఐదు సెషన్ల సగటుతో పోలిస్తే వాల్యూమ్ పెరిగింది. గత శుక్రవారం రూ.319 వద్ద ముగిసిన ఈ కౌంటర్లో ఇన్వెస్టర్లు రూ.370/390 టార్గెట్ ధరతో రూ.300 శ్రేణిలో ప్రవేశించవచ్చు. రూ.285 స్టాప్‌లాసగా పరిగణించాలి.టైటాన్: రెండేళ్లుగా ఈ షేర్లు పరిమిత పరిధిలోనే కదలాడుతూ. సైడ్‌వేసలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఆకర్షణీయమైన ధరల్లో లభిస్తుండడం, పండుగల సీజన్ మొదలవడంతోఈ షేరు పట్ల ఇన్వెస్టర్లు ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. స్వల్పకాల వ్యవధిలో అప్‌స్వింగ్ నమోదయ్యేలా కనిపిస్తోంది. గత శుక్రవారం రూ.3460 వద్ద ముగిసిన ఈ కౌంటర్లో మదుపరులు రూ.3650/3700 టార్గెట్ ధరతో రూ. 3400 శ్రేణిలో కొనుగోలు చేయవచ్చు. రూ.3360 గట్టి స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

## 6 సెషన్లలో రూ 18000 కోట్లు




న్యూఢిల్లీ: అమెరికా-ఇండియా వాణిజ్య ఉద్రిక్తతలు ఈక్విటీ మార్కెట్‌పై తీవ్ర ప్రభా వం చూపుతున్నాయి. వర్తమాన ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కార్పొరేట్ కంపెనీల ఫలితాలు కూడా నిరాశావహంగా ఉండ డం, ఫారెక్స్ మార్కెట్లో రూపాయి బలహీనత వంటి పరిణామాలు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లను (ఎఫ్‌పీఐ) నిధుల ఉపసంహరణకు పురిగొల్పుతున్నాయి. ఫలితంగా ఎఫ్‌పీఐలు ఆగస్టు నెలలో ఇంతవరకు అంటే కేవ లం ఆరు ట్రేడింగ్ సెషన్లలో రూ.18,000 కోట్ల మేరకు ఈక్విటీలను విక్రయించారు. దీంతో 2025 సంవత్సరంలో ఇప్పటివరకు వారు తరలించుకుపోయిన నిధుల పరిమాణం రూ.1.13 లక్షల కోట్లకు చేరింది. డిపాజిటరీల వద్ద ఉన్న సమాచారం ప్రకారం జూలై నెలలో వారు నికరంగా రూ.17,741 కోట్లు తరలించుకుపోగా ఈ నెల 8వ తేదీ నాటికే నికరంగా రూ.17,924 కోట్లు ఉపసంహరించారు. మార్చి నుంచి జూన్ నెలల మధ్య కాలంలో వారు రూ.38,673 కోట్లు ఇన్వెస్ట్ చేశారు. అయితే ప్రస్తుతం ఎఫ్‌పీఐల సెంటిమెంట్ చాలా బలహీనంగా ఉన్నదని, వారు ఏ మాత్రం రిస్క్ భరించే స్థితిలో లేరని ఏంజెల్‌వన్ సీనియర్ ఫండమెంటల్ అనలిస్ట్ వకర్ జావేద్ ఖాన్ అన్నారు. ప్రధానంగా భారతీయ ఉత్పత్తులపై అమెరికా రెండు దశల్లో 50్న సుంకాలు విధించడం సెంటిమెంట్‌పై అధిక ప్రభావం చూపిందని అంటున్నారు. అమెరికన్ ట్రెజరీ రాబడులు మెరుగ్గా ఉండడం విదేశీ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తున్న అంశమని ఖాన్ చెప్పారు.పబ్లిక్ ఇష్యూకి రావాలన్న ఆలోచనను భారత్ పే ప్రస్తుతానికి వాయిదా వేసుకుంది.

## పసిడి ధర మరింత ముందుకే

న్యూఢిల్లీ: పసిడి పరుగుకు ఈ వారంలో కూడా బ్రేక్ పడే సూచనలు కనిపించడం లేదు. గత వారం జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో పసిడి ధర రికార్డు స్థాయికి చేరింది. ఈ వారం సైతం బులియన్ మార్కెట్‌లో ఈ ర్యాలీ కొనసాగుతుందని మార్కెట్ వర్గాల అంచనా. గత వారం దేశీయ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రికార్డు స్థాయిలో రూ.1.03 లక్షలను అధిగమించింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్స్ (31.10 గ్రాములు) ధర గత శుక్రవారం ఒక దశలో రికార్డు స్థాయిలో 3,534.10 డాలర్లకు చేరింది. ప్రస్తుతం కొద్దిగా దిద్దుబాటుకు లోనై 3,400 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఈ వారం ఇది మరింత ముందుకు పరుగులు పెట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. "గత నెల 28న రూ.98,079 పలికిన 10 గ్రాముల మేలిమి బంగారం, గత వారం రూ.1.03 లక్షల స్థాయికి చేరింది. ఇదే సమయంలో అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్స్ పసిడి ధర 3,268 డాలర్ల నుంచి రికార్డు స్థాయిలో 3,534.10 డాలర్లకు చేరింది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006